


www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SATURDAY 26TH SEPTEMBER 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 191 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 26, సెప్టెంబర్ 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :191 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మన్మోహన్ సింగ్ విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు పూర్తి

- గచ్చిబౌలిలో కార్యక్రమాన్ని పరిశీలించిన పొన్నం
- రేపు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరణ
- తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర గుర్తింపు

**హైదరాబాద్, సెప్టెంబర్ 25**

**అక్షరం న్యూస్**



హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఐటీ కారిడార్‌లో విప్రో సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. రేపు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జరగనున్న ఈ కార్యక్రమం కోసం చేపట్టిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.



## 16.32 లక్షల కొత్త రేషన్ కార్డులు

# మంజూరు

- పదేళ్లలో ఒక్క కార్డు ఇవ్వలేదని బీఆర్ఎస్‌పై ఉత్తమ్ విమర్శలు
- 3.42 కోట్ల మందికి ఆహార భద్రత కల్పిస్తున్న ప్రభుత్వం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 25అక్షరం న్యూస్**

రాష్ట్రంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డును కూడా మంజూరు చేయకుండా పేద, మధ్యతరగతి కుటుంబాలను ఇబ్బందులకు గురిచేసిందని రాష్ట్ర నీటిపారుదల, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కొత్త కుటుంబాలు ఏర్పడినా, అర్హులైన లక్షలాది మంది దరఖాస్తులు చేసినా గత ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆహార భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేసినట్లు మంత్రి వెల్లడించారు

☞ మిగతా 2 లో

## దావూద్ భద్రతపై ఐఎస్ఐ ప్రత్యేక దృష్టి

- కరాచీ పోర్టు సమీపానికి నివాసం మార్పు
- భారత్ చర్యల భయంతో అప్రమత్తమైన పాక్
- డీ-కంపెనీలో వారసత్వ పోరు తీవ్రం



02

## పసిపిల్లలు, గర్భిణుల మరణాలపై అధ్యయన కమిటీ

- ఏడుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు
- ఆదిలాబాద్, ఉట్నూర్ ఏజెన్సీలో పర్యటనకు ఆదేశాలు
- వైద్య సేవలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయనున్న బృందం

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 25అక్షరం న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా, ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతాల్లో పసిపిల్లలు, గర్భిణుల మరణాలు, వైద్య సేవల పరిస్థితులపై సమగ్ర అధ్యయనం చేసేందుకు తెలంగాణ రక్షణ సేన అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు ఏడుగురు సభ్యులతో ఈ కమిటీని నియమించారు.

☞ మిగతా 2 లో





## ఆర్యదాన్ ముహమ్మద్ 2026 అవార్డు అందుకున్న సీఎం రేవంత్ రెడ్డి

- నిలంబూర్‌లో ఘనంగా సత్కారం
- కేరళ వెలుపల నుంచి ఎంపికైన తొలి వ్యక్తిగా గుర్తింపు
- ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి కొనసాగించాలని పిలుపు

**నిలంబూర్ (కేరళ), సెప్టెంబర్ 25**

**అక్షరం న్యూస్**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మక 'ఆర్యదాన్ ముహమ్మద్2026' అవార్డును అందుకున్నారు. కేరళ రాష్ట్రంలోని నిలంబూర్‌లో ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యుడు, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ కే.సి. వేణుగోపాల్ చేతుల మీదుగా ముఖ్యమంత్రి ఈ అవార్డును స్వీకరించారు. ప్రజా సేవా రంగంలో ఆయన అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం ప్రదానం చేశారు. అవార్డు స్వీకరణ అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఆర్యదాన్ ముహమ్మద్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడం తనకు ఎంతో గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు.తనను ఈ పురస్కారానికి ఎంపిక చేసిన జ్యూరీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కేరళ రాష్ట్రం వెలుపల నుంచి ఈ అవార్డుకు ఎంపికైన తొలి వ్యక్తిగా నిలవడం మరింత ఆనందాన్ని కలిగించిందన్నారు.కేరళతో తనకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తుచేశారు. కేరళకు వచ్చిన ప్రతిసారీ అక్కడి ప్రజలు ఎంతో ఆత్మీయంగా స్వాగతం పలికారని చెప్పారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా, అలాగే అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా కేరళను సందర్శించిన విషయాన్ని ప్రస్తావించారు. కేరళ ప్రజలు లౌకిక విలువలకు కట్టుబడి ఉండటం దేశానికి ఆదర్శమని పేర్కొన్నారు.

☞ మిగతా 2 లో

## హుస్సేన్‌సాగర్‌లో ఖైరతాబాద్

# మహాగణపతి నిమజ్జనం

- భక్తుల జయజయధ్వానాల మధ్య వీడ్కోలు
- వైభవంగా సాగిన మహాగణపతి శోభాయాత్ర
- ప్రశాంతంగా ముగిసిన నిమజ్జనోత్సవం

**హైదరాబాద్, సెప్టెంబర్ 24**

**అక్షరం న్యూస్**

హైదరాబాద్‌లోని అత్యంత ప్రతిష్ఠాత్మక ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జన వేడుకలు శుక్రవారం భక్తి శ్రద్ధల మధ్య ప్రశాంతంగా ముగిశాయి.



☞ మిగతా 2 లో

## సకల జనుల సమ్మె తెలంగాణ

# పోరాటానికి మైలురాయి



- ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసిన శ్రీనివాస్ గౌడ్
- ప్రజల ఐక్యతకు ప్రతీకగా సమ్మె
- తెలంగాణ సాధనలో చారిత్రాత్మక ఘట్టం

**హైదరాబాద్, సెప్టెంబర్ 25**

**అక్షరం న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమ చరిత్రలో సకల జనుల సమ్మె ఒక కీలక ఘట్టమని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

☞ మిగతా 2 లో



## ఆర్టీసీ ఎన్నికల్లో టిడబ్ల్యూయూకు కాంగ్రెస్ మద్దతు

- గుర్తింపు సంఘం ఎన్నికల నేపథ్యంలో ప్రకటన
- సమన్వయ బాధ్యతలు బొంతు రామ్మోహన్‌కు
- పార్టీ శ్రేణులకు టీపీసీసీ సూచనలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 25**

**అక్షరం న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ గుర్తింపు సంఘం ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కీలక ప్రకటన చేసింది. అక్టోబర్ 9, 2026న జరగనున్న ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ (టిడబ్ల్యూయూ)కు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. ఈ మేరకు పార్టీ శ్రేణులకు మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగ సంఘ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ తన వైఖరిని స్పష్టం చేసింది.మహేష్ కుమార్ గౌడ్ విడుదల చేసిన ప్రకటనలో తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఆ యూనియన్ విజయానికి అవసరమైన సహకారం అందించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు.

☞ మిగతా 2 లో



# ప్రజలే దైవంగా.. సేవలందిస్తున్న పశువైద్యాధికారి రామకృష్ణ క్షేత్రస్థాయిలో పరిశీలన

### దివ్యాంగురాలికి అండగా నిలుస్తూ..
### సెలవు రోజుల్లోనూ విశ్రాంతిలేని సేవ
### ప్రజాసేవలో ప్రత్యేక అధికారి నిబద్ధత.. ప్రశంసలు అందుకుంటున్న డాక్టర్ పి. రామకృష్ణ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /సెప్టెంబర్ 25 /అక్షరం న్యూస్:**

ములకలపల్లి మండలం జగన్నాధపురం గ్రామపంచాయతీ చేయూత పింఛన్ల ప్రత్యేక అధికారిగా (స్పెషల్ ఆఫీసర్) బాధ్యతలు నిర్వహిస్తున్న స్థానిక పశువైద్యాధికారి పి. రామకృష్ణ తన సేవాభావంతో అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రజలకు సేవ చేయడంలో ఆయన చూపుతున్న నిబద్ధత పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది. బాధ్యతాయుతమైన నిర్వహణ జగన్నాధపురం గ్రామపంచాయతీకి చేయూత పింఛన్ల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆయన తన కర్తవ్యాన్ని ఎంతో నిబద్ధతతో నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన పేదలకు అందేలా చూసేందుకు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు.క్షేత్రస్థాయిలో పరిశీలనపింఛన్ల వెరిఫికేషన్ ప్రక్రియలో భాగంగా ఆయన తాజాగా గంగారం గ్రామాన్ని సందర్శించారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి పరిశీలనలు జరుపుతూ, అర్హతలను పారదర్శకంగా పరిశీలిస్తున్నారు.దివ్యాంగురాలికి అండగా నిలుస్తూ.. గంగారం గ్రామంలో వెరిఫికేషన్ చేస్తున్న సమయంలో ఓ నిరుపేద దివ్యాంగురాలి దీనస్థితిని ఆయన గుర్తించారు. వెంటనే స్పందించి, ఆ దివ్యాంగురాలికి తక్షణమే ప్రభుత్వ సహాయం అందేలా చూడాలని సంబంధిత అధికారులను ప్రత్యేకంగా కోరారు. ఆమెకు అండగా నిలుస్తానని భరోసా కల్పించారు. సెలవు రోజుల్లోనూ విశ్రాంతిలేని సేవ పండుగైనా,



ఆదివారమైనా అనే తేడా లేకుండా ఆయన ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. సెలవు రోజులను సైతం లెక్కచేయకుండా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారు. స్థానికుల నుంచి ప్రశంసల వెల్లువ ప్రజల సమస్యల పట్ల ఎంతో బాధ్యతగా స్పందిస్తూ, ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న పి. రామకృష్ణ సేవా తీరును స్థానికులు, గ్రామస్తులు ఘనంగా అభినందిస్తున్నారు. ఆయన పనితీరు ఇతరులకు స్ఫూర్తిదాయకంగా ఉందని కొనియాడుతున్నారు.

## విద్యార్థులకు కండ్లద్దాల పంపిణీ దృష్టి లోపాలను నిర్లక్ష్యం చేయొద్దు

### డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రభుదాస్

**కరీంనగర్/జమ్మికుంట/, సెప్టెంబర్ 25/అక్షరం న్యూస్:**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ మైనారిటీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు కళ్లద్దాలను పంపిణీ చేశారు. రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం వైద్య బృందం రెండు నెలల క్రితం పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించింది. ఈ పరీక్షల్లో దృష్టి లోపాలు ఉన్న 38 మంది విద్యార్థులను గుర్తించారు. వారికి అవసరమైన కళ్లద్దాలను శుక్రవారం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం వైద్య బృందం ఆధ్వర్యంలో హుజురాబాద్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రభుదాస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రభుదాస్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసు నుంచే కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కంటి ఆరోగ్యానికి అవసరమైన పోషకాలతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు తగినంత నిద్రపోవాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, మొబైల్ ఫోన్ల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు.కళ్లలో మబ్బుగా కనిపించడం, రెండు దృశ్యాలు కనిపించడం, కళ్ల ఎర్రబడటం, కాంతి వెలుగులు కనిపించడం, కళ్లలో లేదా కనురెప్పల్లో వాపు వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స తీసుకోవడం ద్వారా దృష్టిని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం వైద్యాధికారి డాక్టర్ మొగిలి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, జిల్లా ఆరోగ్య విద్యాధికారి పంజాల ప్రతాప్ గౌడ్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అశ్విని, ఫార్మసిస్ట్ పుష్పాంజలి తదితరులు పాల్గొన్నారు.



## నాయినేని రజిత కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్‌పర్సన్

**కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 25/అక్షరం న్యూస్:**

కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన నాయినేని రజిత కుటుంబాన్ని హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు పరామర్శించారు. రజిత మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.రజిత మృతి కుటుంబానికి తీరని లోటని, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆమె సూచించారు. బాధిత కుటుంబానికి తనవంతు సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అద్భుతరావు, రాజ్ కుమార్, ఖాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## పెద్ద శక్కారగా గ్రామంలో ఉచిత పశు వైద్య చికిత్స

**మద్నూర్ / సెప్టెంబర్ 25 ( అక్షరం న్యూస్ -కామారెడ్డి )**

మద్నూర్ మండలం పెద్ద శక్కారగా గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని సర్పంచ్ విశాలాక్షి రామ్ పటేల్ తెలిపారు. శుక్రవారం రోజున ఉచిత పశు వైద్య చికిత్స సర్పంచ్ ప్రారంభించడం జరిగింది. పశు వైద్యుడు వినీత్ కుమార్ పశువులకు ప్రథమ చికిత్స నిర్వహించడం జరిగింది. ఈ శిబిరం లో 24 గేదెలకు గర్భకోశ వ్యాధి పరీక్షలు, 12 సాధారణ చికిత్సలు, 25 దూడలకు నట్టల నివారణ తాగించడం జరిగింది. గ్రామ సర్పంచ్ విశాలాక్షి రామ్ పటేల్ పశుదారులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఉపయోగించుకొని తమ యొక్క పశువులను ఆరోగ్యంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మద్నూర్ మండల పశు వైద్యుడు యునుస్ ( ఏ.డి ), అబ్దుల్ మాజీద్, పశుదారులు, పశు వైద్య బృందం సభ్యులు పాల్గొన్నారు.



## జిల్లా కాటన్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడికి ఘన సన్మానం

### నూతన అధ్యక్షుడు బచ్చు భాస్కర్‌కు శుభాకాంక్షలు తెలిపిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్

**కరీంనగర్/జమ్మికుంట/, సెప్టెంబర్ 25/అక్షరం న్యూస్:**

కరీంనగర్ జిల్లా కాటన్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బచ్చు భాస్కర్‌ను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.కాటన్ మిల్లర్స్ అసోసియేషన్‌కు అధ్యక్షుడిగా ఎన్నికైన బచ్చు భాస్కర్ భవిష్యత్‌లో మిల్లర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, పత్తి రైతులకు సంబంధించిన అంశాలపై కూడా చొరవ చూపాలని ఆకాంక్షించారు. పత్తి పరిశ్రమ అభివృద్ధికి అసోసియేషన్ మరింతగా కృషి చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్లు చింతల శ్రీనివాస్, చందా రాజు, దిడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

## 16.32 లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు

2025 జనవరి 1 నాటికి రాష్ట్రంలో 89,95,282 రేషన్ కార్డులు ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 16,32,810 కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కొత్త కార్డుల ద్వారా మరో 61,09,544 మందికి ఆహార భద్రత కల్పించామని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 1,06,28,092 రేషన్ కార్డులు అమల్లో ఉన్నాయని వివరించారు.ఈ కార్డుల ద్వారా మొత్తం 3,42,57,109 మంది ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని దాదాపు ప్రతి అర్హ కుటుంబానికి ఆహార భద్రత అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రేషన్ కార్డు అనేది కేవలం బియ్యం పంపిణీకి మాత్రమే కాకుండా అనేక సంక్షేమ పథకాల అమలుకు కీలకమైన ఆధార పత్రంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి అర్హ కుటుంబానికి రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులందరికీ ప్రతి వ్యక్తికి నెలకు ఆరు కిలోల చొప్పున నాణ్యమైన సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పేద ప్రజలు కూడా నాణ్యమైన బియ్యం వినియోగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలా సుమారు 2.16 లక్షల మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.

మొదటిపేజీ తరువాయి

## పసిపిల్లలు, గర్భిణుల మరణాలపై అధ్యయన కమిటీ

ఈ ఘటనపై స్పందించిన కల్వకుంట్ల కవిత, బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి అండగా నిలిచారు. అనంతరం రిమ్స్ ఆసుపత్రిని సందర్శించి ప్రమాదం జరిగిన విభాగాన్ని పరిశీలించారు. వైద్య సదుపాయాల పరిస్థితిపై ఆరా తీశారు. రిమ్స్ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య వసతులు, నిపుణులైన వైద్యుల సంఖ్య, అత్యవసర సేవలు, నవజాత శిశువుల సంరక్షణకు సంబంధించిన సదుపాయాలను కమిటీ పరిశీలించనుంది. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్య సేవలు ప్రజలకు ఎంత మేర అందుతున్నాయనే అంశంపై కూడా అధ్యయనం చేయనుంది. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సేవల అమలులో ఉన్న సమస్యలను గుర్తించి నివేదికలో పొందుపరచనుంది.ఈ అధ్యయన కమిటీలో ఆర్వీఆర్ ప్రసాద్, ఇరిగిజ్జ మురళీకృష్ణ, ఎంఏ అశ్వక్, డాక్టర్ చంద్ర ప్రకాష్, డాక్టర్ సనీత్ కుమార్, పగిడాల శ్రావణి, హలీమా బేగం సభ్యులుగా ఉన్నారు. కమిటీ సభ్యులు ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి ప్రజలు, వైద్య సిబ్బంది, అధికారులతో మాట్లాడి సమాచారం సేకరించనున్నారు. సంబంధిత రికార్డులు, వైద్య గణాంకాలను కూడా పరిశీలించనున్నారు. అధ్యయనం అనంతరం జిల్లాలోని వైద్య పరిస్థితులు, శిశువులు, గర్భిణుల మరణాలకు సంబంధించిన అంశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని కల్వకుంట్ల కవిత ఆదేశించారు. ఆ నివేదికను రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఏర్పాటు చేసిన కమిటీతో పాటు ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. వైద్య సేవల మెరుగుదల, ప్రజల ఆరోగ్య భద్రతకు అవసరమైన చర్యలు తీసుకునేలా నివేదిక ఉపయోగపడాలని ఆమె ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ అధ్యయనం దోహదపడుతుందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

మొదటిపేజీ తరువాయి

## ఆర్యదాన్ ముహమ్మద్2026 అవార్డు అందుకున్న సీఎం రేవంత్ రెడ్డి

ఆర్యదాన్ ముహమ్మద్ కేరళ రాజకీయాల్లో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్న నాయకుడని ముఖ్యమంత్రి కొనియాడారు. ఎనిమిదిసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజలకు సేవలందించారని, పలువురు ముఖ్యమంత్రుల మంత్రివర్గాల్లో నాలుగుసార్లు మంత్రిగా పనిచేశారని గుర్తుచేశారు. కేరళ రాజకీయాల్లో ఆయన వ్యూహాత్మక నాయకత్వంతో ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. ఆర్యదాన్ ముహమ్మద్ కాంగ్రెస్ పార్టీకి కేరళలో ఒక మహావృక్షంలా నిలిచారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆయన జీవితాంతం కృషి చేశారని చెప్పారు. ఆయన స్ఫూర్తిని అనుసరిస్తూ ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ చైర్మన్ ఆర్యదాన్ షౌకత్, కేరళకు చెందిన పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, సామాజిక రంగ ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమం ఘనంగా నిర్వహించబడగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ అవార్డు ప్రజా సేవా రంగంలో ఆయనకు లభించిన మరో ముఖ్యమైన గుర్తింపుగా నిలిచింది.

మొదటిపేజీ తరువాయి

## దావూద్ భద్రతపై ఐఎస్ఐ ప్రత్యేక దృష్టి

**కరాచీ, సెప్టెంబర్ 25 అక్షరం న్యూస్**

అంతర్జాతీయ ఉగ్రవాది, అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం విషయంలో పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ తన వ్యూహాన్ని మార్చుకున్నట్లు నిఘా వర్గాల సమాచారం వెల్లడిస్తోంది. గతంలో దావూద్ నెట్‌వర్క్‌ను వివిధ కార్యకలాపాలకు వినియోగించుకున్న ఐఎస్ఐ, ప్రస్తుతం అతడి భద్రతకే అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది. దావూద్‌పై భారత్ ఏదైనా ప్రత్యేక ఆపరేషన్ చేపట్టే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని భద్రతా ఏర్పాట్లు మరింత కట్టుదిట్టం చేసినట్లు సమాచారం. దావూద్ నివాసాన్ని కరాచీ పోర్టుకు సమీపంలోని అత్యంత భద్రమైన ప్రాంతానికి మార్చినట్లు నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి. సముద్ర మార్గం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో వేగంగా తరలించే అవకాశాలు ఉండటంతో ఈ ప్రాంతాన్ని ఎంపిక చేసినట్లు చెబుతున్నారు. ఒకవేళ భద్రతా ముప్పు ఏర్పడితే తక్షణ చర్యలు తీసుకునేలా ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసినట్లు సమాచారం.

## హుస్సేన్‌సాగర్‌లో ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం

మొదటిపేజీ తరువాయి

ఉదయం 9.30 గంటలకు ఖైరతాబాద్ నుంచి మహాగణపతి శోభాయాత్ర అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ప్రత్యేక అలంకరణలతో సిద్ధం చేసిన వాహనంపై మహాగణపతిని ప్రతిష్ఠించి శోభాయాత్రను కొనసాగించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిగీతాలు, నృత్యాలతో ఉత్సవానికి మరింత శోభను తీసుకువచ్చారు. గణనాథుడి దర్శనం కోసం మార్గమంతా భక్తులు బారులు తీశారు. శోభాయాత్ర ప్రారంభ సమయంలో దానం నాగేందర్ గణనాథుడి ఎదుట నృత్యం చేసి భక్తుల్లో ఉత్సాహాన్ని నింపారు. 'గణపతి బప్పా మోరియా' నినాదాలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. సెన్సేషన్ థియేటర్, రాజ్‌దూత్ చౌరస్తా, టెలిఫోన్ భవన్, ఇక్బాల్ మినార్, తెలంగాణ తల్లి చౌరస్తా మీదుగా శోభాయాత్ర ముందుకు సాగింది.

## డోంగ్లీ మండలం గణనాథుడి ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే కాంతారావు

**మద్నూర్ / సెప్టెంబర్ 25 (అక్షరం న్యూస్ కామారెడ్డి):**

జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు , మొఘ, డోంగ్లీ, కుర్లా గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా గణేష్ మండపాల్లో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాంతారావు, విఘ్నేశ్వరుడిని దర్శించుకుని నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు నిర్వహించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గణేష్ ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేలా కొనసాగాలని ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే కాంతారావు ప్రజలు భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో వేడుకలు నిర్వహించుకోవాలని కోరారు. ఎమ్మెల్యేను గణేష్ మండలి సభ్యులు, స్థానిక సర్పంచులు, గ్రామ ప్రజలు సాదరంగా ఆహ్వానించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఉత్సవాల ఏర్పాట్లు, భక్తుల కోసం చేపట్టిన కార్యక్రమాలను మండలి సభ్యులు ఎమ్మెల్యేకు వివరించారు. మెనూర్, మొఘ, డోంగ్లీ గ్రామాల్లో గణనాథుడి దర్శనం సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే కాంతారావు వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గజానాన్ పటేల్, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు బాచవార్ లక్ష్మణ్ పటేల్, కామారెడ్డి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడు యునుస్ పటేల్, మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, మొఘ సర్పంచ్ బస్వంత్ పటేల్, డోంగ్లీ కాంగ్రెస్ పార్టీ నాయకులు , గణేష్ మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# సుందిళ్ల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో డైరెక్టర్లు, జీఎంల ప్రత్యేక పూజలు





**రామగిరి, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 25, అక్షరం న్యూస్:**

రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని శుక్రవారం డైరెక్టర్లు, జనరల్ మేనేజర్లు టి.ఆర్. కన్నన్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్, డాక్టర్ నగేష్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, హైదరాబాద్ రీజియన్2, డాక్టర్ ఐ. సత్యనారాయణ, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, హైదరాబాద్ రీజియన్1, అశోక్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ, హైదరాబాద్తో పాటు ఆర్జీ1 జీఎం లలిత్ కుమార్, ఆర్జీ2 జీఎం లక్ష్మీపతి గౌడ్, ఆర్జీ3 జీఎం మధుసూదన్ లు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.ఆలయానికి వచ్చిన అధికారులకు ఆలయ అర్చకులు రుద్రభట్ల జయంతి శర్మతో పాటు ఆలయ డైరెక్టర్లు, నిర్వాహకులు పూర్ణకుటుంబంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అధికారులు, జీఎంలను ఆలయ నిర్వాహకులు శాలువాలతో సత్కరించి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చిత్రపటాలను జ్ఞాపికలుగా అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ విశిష్టత, స్వామివారి ప్రాశస్త్యం గురించి అర్చకులు అధికారులకు వివరించారు. సుందిళ్ల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందని, నిత్యం భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్ నరెడ్ల శ్రీనివాసరావు, రేణిగుంట రవి, మాటూరు సమ్మయ్య, ఓసీపీ2 పీవో రాజశేఖర్, అధికారుల సంఘాల నాయకులు కోల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిలుగు వెలుగుల సొగసుల అజంత భాష.. తెలుగు

- మాతృభాషే మన అస్తిత్వం.. తెలుగు భాషా పరిరక్షణే మనందరి బాధ్యత!



దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు కొనియాడిన తెలుగు భాష అపారమైన సాహిత్య సంపద, మధురమైన పలుకులు, విశిష్టమైన సంస్కృతి సంప్ర దాయాలతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు ఉపన్యాసకులు తూపురాణి వేంకటకృష్ణమాచార్యులు పేర్కొన్నారు. తెలుగు భాషకు వేల సంవత్సరాల చరిత్ర ఉందని, అవధానం, శతకం, సంకీర్తన, జానపద సాహిత్యం వంటి ప్రక్రియలు దాని వైభవాన్ని చాటుతున్నాయని తెలిపారు. తెలుగు భాష ప్రాచీనతతోపాటు శాస్త్రీయతను కూడా కలిగి ఉందన్నారు.ప్రస్తుత సమాజంలో ఆంగ్ల భాషపై పెరుగుతున్న మక్కువతో మాతృభాషకు ఆదరణ తగ్గడం ఆందోళనకరమని పేర్కొన్నారు. మాతృభాష మనుగడ కోల్పోతే జాతి సంస్కృతి, చరిత్ర, అస్తిత్వం దెబ్బతింటాయని అన్నారు. విద్యాబోధన, పాలన, నిత్య వ్యవహారాల్లో తెలుగు భాష వినియోగాన్ని పెంచాలని, పాఠశాల స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు మాతృభాషకు సముచిత స్థానం కల్పించాలని సూచించారు. తెలుగు భాషాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## చిన్నారుల సంపూర్ణ ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో కీలకం

**పోషణ మాసంలో అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం**

**సూర్యాపేట/నేరేడుచర్ల, సెప్టెంబర్ 25: అక్షరం న్యూస్**

పోషణ మాసంలో భాగంగా నేరేడుచర్ల పట్టణంలోని 5వ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్‌వాడీ పర్యవేక్షకురాలు ఎన్. రాజలక్ష్మి హాజరై చిన్నారుల ఎదుగుదల, పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.ఐదేళ్లలోపు పిల్లలకు మెదడు, శరీర ఎదుగుదల వేగంగా ఉంటుందని, ఈ దశలో వారికి పౌష్టికాహారం అందించడంతోపాటు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు కూడా పోషకాహారంపై శ్రద్ధ వహించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. అనంతరం పోషకాహార ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, తల్లులు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## సరస్వతి శిశు మందిర్‌లో ఘనంగా వందేమాతరం 150 ఏళ్ల వేడుకలు

**సామూహికంగా ఆలపించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ సెప్టెంబర్25/ అక్షరం న్యూస్**

ములకలపల్లి మండల పరిధిలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో నమామి భారతం కార్యక్రమాన్ని పురస్కరించుకుని జాతీయ గేయం వందేమాతరం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 11:00 గంటలకు పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రబంధ కరణి కమిటీ సభ్యులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ముక్తకంఠంతో పూర్తి వందేమాతరం గీతాన్ని భక్తిశ్రద్ధలతో సామూహికంగా ఆలపించారు.అనంతరం జరిగిన సభలో వక్త శనగపాటి రవి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరంలో జాతిని ఏకం చేసిన వందేమాతరం గీతం ప్రాముఖ్యతను, దాని చారిత్రక నేపథ్యాన్ని విద్యార్థులకు సవివరంగా వివరించారు. దేశభక్తి భావనను ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మడకం కమలకుమారి, కమిటీ అధ్యక్షులు పద్దం నరసింహారావు, కార్యదర్శి ప్రభాకర్ రావు, కోశాధికారి తిరుపతి రెడ్డి, సభ్యులు గుగులోత్ శంకర్, నవీన్, మిరియాల అవినాష్, కోటం రాజు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## యూపీఐపై చార్జీలు.. సామాన్యుడిపై మరో భారం

**సూర్యాపేట/నేరేడుచర్ల, సెప్టెంబర్ 25: అక్షరం న్యూస్**

యూపీఐపై చార్జీలు విధించే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం నేరేడుచర్లలో సిపిఐ ఆధ్వర్యంలో యూపీఐ చార్జీలకు వ్యతిరేకంగా బ్యానర్‌పై సంతకాల సేకరణ చేపట్టారు. చార్జీల భారం చివరకు సామాన్య ప్రజలపైనే పడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తప్పిపోయిన మహిళ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు

**పెద్దపల్లి/ఓదెల సెప్టెంబర్25(అక్షరం న్యూస్)**



పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల జీలకుంట గ్రామానికి చెందిన కొలుపుల ఐలమ్మ 73 సంవత్సరాలు ఈనెల 20న మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో ఐలమ్మ ఇంటి నుండి కుమార్తె జానా సులోచన ఇంటికి వెళ్తున్నాను అని చెప్పి వెళ్ళిపోయిందని సాయంత్రం అయినా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు జీలకుంట గ్రామ చుట్టుపక్కల ప్రాంతాలను బంధువులకు వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదని కుమారుడు కొలుపుల సంపత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సనత్ రెడ్డి తెలిపారు.

## ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

**28న ఖమ్మంలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ**

**జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :**

ఈ నెల 28, 29, 30 తేదీల్లో ఖమ్మంలో నిర్వహించనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) నాలుగో జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుండేటి మల్లేశం పిలుపునిచ్చారు. మహాసభల పోస్టర్‌ను గురువారం అంతర్గాం గోదావరిఖని కోర్టు చౌరస్తాలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ.. ఈ నెల 28న ఖమ్మంలో వేలాది మందితో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు, రైతు కూలీలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయ రంగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, వ్యవసాయ రంగ పరిరక్షణ తదితర అంశాలపై మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.భూమి సమస్య, పట్టాదారు పాసుపుస్తకాలు, రైతుల రుణమాఫీ, కౌలు రైతుల సమస్యలు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల సమస్యల పరిష్కారం కోసం ఏఐకేఎంఎస్ నిరంతరం పోరాడుతోందన్నారు. ప్రభుత్వ, అటవీ, మిగులు భూములను సాగు చేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలు మంజూరు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తోకల రమేష్, బొట్టు రవికుమార్, మల్యాల దుర్గయ్య, మాదం కొమరయ్య, సదన్న, రాజేశ్వరరావు, గుండు రాజన్న, పులిపాక మల్లేష్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా వినాయక మహా అన్నదానం

**అన్ని దానాల్లో కల్లా అన్నదానం దానం మిన్న**

**మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి వీధిలో వినాయకుడిని దర్శించుకున్న సర్పంచులు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి/ సెప్టెంబర్ 25 /అక్షరం న్యూస్:**

ములకలపల్లి మండల కేంద్రం లో మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి వీధిలో ఏర్పాటు చేసిన వినాయక స్వామివారిని మహిళా సర్పంచులు శుక్రవారం దర్శించుకున్నారు.అనంతరం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ.గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజల్లో ఐక్యత,భక్తి భావం పెరుగుతుందని అన్నారు.వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని,గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ వినాయక స్వామివారిని కోరుకుంటున్నామని తెలిపారు. మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి ఆధ్వర్యంలో ప్రతి ఏటా అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు.అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.ఈ ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ చైర్మన్ నరాటి ప్రసాద్ రాచ్చన్నగూడెం సర్పంచ్ మడకం విజయ,మూకమామిడి సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి,ములకలపల్లి సర్పంచ్ కోర్సా చంద్రలేఖ మాజీ ఎంపీటీసీలు కల్లూరి పద్మ,తాటి తులసి,సున్నం సునీత మరియు ఆదివాసీ నాయకులు ఊకె రవి,మాస్ లైన్ నాయకులు పోతుగంటి లక్ష్మణ్,కోర్సా రామకృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటి భద్రం,సున్నం బుచ్చిబాబు మరియు అంజన్న కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన పుట్ట మధూకర్

**రామగిరి,పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 25 (అక్షరం న్యూస్)**

రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన మాజీ ఎంపీటీసీ మేడగోని రాజయ్య సోదరి అరెల్లి మల్లేశ్వరి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శుక్రవారం పరామర్శించారు.ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మల్లేశ్వరి మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు శంకేసి రవీందర్, మాజీ మండల రైతుబంధు అధ్యక్షుడు మ్యాదరవేన కుమార్, నాయకులు కాపరబోయిన భాస్కర్, రొడ్డ శ్రీనివాస్, దామెర శ్రీనివాస్, బర్ల కుమార్, తుమ్మల అశోక్, బడికెల శ్రీనివాస్, గెల్లు భార్గవ్, గొర్రె రవి, గొర్రె నాగరాజు, మేడగోని రాజీర్, చిప్ప రాజు, బేతు రాజయ్య తదితరులు పాల్గొన్నారు



# ఫార్మర్ ఐడీ ఉంటేనే ప్రభుత్వ పథకాలు

**సెప్టెంబర్ 30 వరకు గ్రామాల్లో ప్రత్యేక క్యాంపెయిన్లు**

**ములకలపల్లి మండల వ్యవసాయ అధికారి బి. అరుణ్ బాబు వెల్లడి**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ సెప్టెంబర్ 25 /అక్షరం న్యూస్:**

రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందాలంటే ఆధార్ తరహాలో ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్య (ఫార్మర్ ఐడీ) తప్పనిసరి అని మండల వ్యవసాయ అధికారి బి. అరుణ్ బాబు తెలిపారు. మండల పరిధిలోని గ్రామాల్లో ఈ నెల 22 నుంచి 30 వరకు ప్రత్యేక నమోదు శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు నమోదు చేసుకోని రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా రైతు పేరిట వివిధ ప్రాంతాల్లో ఉన్న భూముల వివరాలన్నీ ఒకే చోట నమోదవుతాయని ఏవో వివరించారు. దీనివల్ల అర్హులైన రైతులను సులభంగా గుర్తించడంతో పాటు ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందుతాయన్నారు. ముఖ్యంగా వరి, పత్తి, మొక్కజొన్న, కంది పంటలను కనీస మద్దతు ధరకు విక్రయించుకోవడానికి, బ్యాంకుల ద్వారా పంట రుణాలు పొందడానికి, ఎఫ్ఎఫ్ఎస్ ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, రాయితీ పరికరాలు అందుకోవడానికి ఈ ఐడీ ఎంతో కీలకమని స్పష్టం చేశారు.

**ఎలా నమోదు చేసుకోవాలి:**

రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబరుతో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో)ని గానీ, మీ-సేవ, సీఎస్‌సీ కేంద్రాలను గానీ సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవచ్చు. ఇప్పటికే రైతు ఐడీ పొందిన వారు మళ్లీ నమోదు చేయించుకోవాల్సిన అవసరం లేదు. నమోదు కాని రైతుల వివరాలను గ్రామాల వారీగా వాట్సాప్ గ్రూపుల ద్వారా తెలియజేస్తున్నామని, సందేహాలుంటే వెంటనే స్థానిక ఏఈవోలను సంప్రదించాలని ఆయన సూచించారు. ఐడీ స్టేటస్ తెలుసుకునే విధానం: రైతులు తమ ఐడీ స్థితిని తెలుసుకోవడానికి అధికారిక పోర్టల్ (https://tlfr.agristack.gov.in/farmer`registry`tl/#/checkEnrolmentStatus) సందర్శించి, ఆధార్ నంబర్ నమోదు చేసి, మొబైల్‌కు వచ్చే ఓటీపీని ఎంటర్ చేయడం ద్వారా స్క్రీన్‌పై రైతు ఐడీని పరిశీలించుకోవచ్చని తెలిపారు.

# రాజుపేట వంతెనను వెంటనే నిర్మించాలి: బీజేపీ డిమాండ్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ములకలపల్లి/ సెప్టెంబర్ 26/అక్షరం న్యూస్:**

మండలంలోని రాజుపేట గ్రామ శివారులో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదలకు కొట్టుకుపోయిన వంతెనను బిజెపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు శంకర్ నాయక్ మాట్లాడుతూ... భారీ వర్షాలకు పాల్వంచదమ్మపేట మార్గంలోని రాజుపేట వద్ద కూలిపోయిన వంతెనను తక్షణమే పునర్నిర్మించాలని డిమాండ్ చేశారు. వంతెన తెగిపోవడంతో రాకపోకలు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి కొత్త బ్రిడ్జిని నిర్మించాలని కోరారు. తాత్కాలికంగా సురక్షితమైన ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయడంతో పాటు, ప్రమాదాలు జరగకుండా ఘటనా స్థలంలో బారికేడ్లు, లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తంబాల రవి, పూనెం నవీన్ కుమార్, గోడ్ల రాజయ్య, ముత్యాలరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు

**- టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాలరాజి రెడ్డి**

**-అవగాహన పెంచుకుందాం.. ఐక్యంగా ముందుకు సాగుదాం**

**- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్**





**రామగిరి, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 25 అక్షరం న్యూస్:**

కార్మిక చట్టాలపై మరింత అవగాహన పెంచుకుని, కార్మికుల హక్కులు, సమస్యలు, సంక్షేమం కోసం ఐక్యంగా నిరంతరం పోరాటం చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. కార్మికులకు అన్యాయం జరిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని సాయిరాం గార్డెన్‌లో శుక్రవారం అర్జీ-3 ఏపీ డివిజన్ టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య ఆధ్వర్యంలో సెంట్రల్ కమిటీ, డివిజన్ కమిటీ ముఖ్య నాయకులకు కొత్త కార్మిక చట్టాలు, కార్మికుల హక్కులు, సమస్యలు, సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక అవగాహన, శిక్షణ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమరయ్య, అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగిలి సంపత్‌రెడ్డి అతిథులుగా హాజరయ్యారు. సింగరేణి మాజీ పర్సనల్ అధికారి ముప్పిడి రవీందర్‌రెడ్డి కార్మిక చట్టాలు, కార్మికుల హక్కులు, సంక్షేమ కార్యక్రమాలపై నాయకులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా పుట్ట మధుకర్, మిరియాల రాజిరెడ్డి మాట్లాడుతూ.. కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మభ్యపెట్టడం సరికాదన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కార్మికుల పక్షాన నిలబడి ప్రశ్నిస్తామని తెలిపారు. సింగరేణి కంపెనీకి రావాల్సిన విద్యుత్ బకాయిలు రూ. 52 వేల కోట్లకు పైగా పేరుకుపోయాయని పేర్కొంటూ, కంపెనీ ఆర్థిక ప్రయోజనాలను కాపాడేందుకు బాధ్యత కలిగిన కార్మిక సంఘాలు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని అన్నారు. సింగరేణిని ఆర్థిక వనరుగా వినియోగిస్తూ కార్మికుల సంక్షేమాన్ని విస్మరించడం సరికాదన్నారు. మెడికల్ బోర్డులు, మెడికల్ అన్ఫిట్, కార్మిక వాడల్లో రోడ్లు, డ్రైనేజీ సమస్యలు, 150 మస్టర్ తదితర అంశాలను ప్రస్తావిస్తూ కార్మికులకు ఇబ్బందులు కలిగించే విధానాలను వెంటనే సరిదిద్దాలని డిమాండ్ చేశారు. కార్మికుల చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేయకుండా సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. బీఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వారా 16 వేల మందికి పైగా సీనియర్ కార్మికులకు మెడికల్ అన్ఫిట్ చేసి వారి పిల్లలకు ఉద్యోగాలు కల్పించినట్లు వారు తెలిపారు. కార్మికులు అడగకపోయినా ఒక శాతం విద్యుత్ చార్జీల రికవరీని పూర్తిగా రద్దు చేసి ఏసీ సౌకర్యం కల్పించిన ఘనత టీబీజీకేఎస్‌కు దక్కుతుందని పేర్కొన్నారు. అలాగే అనేక అండర్‌గ్రౌండ్ గనులు, ఓపెన్‌కాస్ట్ గనులను ప్రారంభించడంతో పాటు ఉన్న గనుల విస్తరణకు అనుమతులు తీసుకువచ్చామని, కార్మికుల తల్లిదండ్రులకు సైతం కార్పొరేట్ వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రస్తుతం గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల కాలపరిమితి ముగిసిన నేపథ్యంలో కార్మిక నాయకత్వం మరింత ఐక్యంగా, చైతన్యంతో సమస్యలపై పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. కార్మికులకు జరుగుతున్న అన్యాయాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలని అన్నారు. అర్జీ-3 ప్రాంతంలో టీబీజీకేఎస్‌ను మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కార్మికులను చైతన్యపరచాలని, కార్మికుల సమస్యలపై నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా సంఘాన్ని బలోపేతం చేసేలా ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రామగిరి మండల శాఖ అధ్యక్షుడు శంకేష్ రవీందర్, కమాన్‌పూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, రామగిరి మాజీ జెడ్పీ సభ్యులు శారద కుమార్, పట్టణ అధ్యక్షుడు కాపురబోయిన భాస్కర్‌తో పాటు సెంట్రల్ కమిటీ, డివిజన్ కమిటీ నాయకులు, ఓసీ-1, ఓసీ-2, ఏఎల్‌పీ, సీహెచ్‌పీ, ఎస్అండ్‌పీసీ పిట్ సెక్రటరీలు, అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు, సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సందేశాత్మక చిత్రాలే సమాజానికవసరం

**- 'తిరగబడ్డ మమకారం' లఘు చిత్రం ప్రివ్యూ**

**- పలువురి ప్రశంస**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కళాకారుడు చంద్రపాల్ స్వీయ నిర్మాణ, దర్శకత్వంలో ఇటీవల షూటింగ్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమైన 'తిరగబడ్డ మమకారం' లఘు చిత్రం ప్రివ్యూ శుక్రవారం స్థానిక చంద్రశేఖనగర్ లోని నిరీక్షణ స్టూడియోలో పుర ప్రముఖుల కొరకు ప్రదర్శించారు. ముందుగా చిత్ర దర్శకుడు చంద్రపాల్ మాట్లాడుతూ ఏ చిత్రమైనా తీసిన వారికి అద్భుతంగా ఉంటుందని, కానీ దానిలోని లోపాలను, సమాజంపై దాని ప్రభావాన్ని నిర్ణయించేది ప్రేక్షకులేనని, అందుకే సమజాహితంకోరే ప్రముఖులకు ముందుగా చూపించి, ఏమైనా తప్పులుంటే సరిదిద్దుకోవాలనే వ్యక్తిగత సెన్సార్ ను పాటిస్తూ.. ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చిత్ర వీక్షణ అనంతరం అతిథులు మాట్లాడుతూ నేటి వాస్తవ సామాజిక పరిస్థితులను ఇతివృత్తంగా తీసుకొని రూపొందించిన 'తిరగబడ్డ మమకారం' లఘుచిత్రం సమాజానికి కొత్త సందేశం ఇచ్చే విదంగా ఉందని ప్రశంసించారు. ఈ చిత్రం ద్వారా ఒకరిద్దరిలో మార్పు వచ్చినా ప్రయోజనం సిద్ధించినట్లేనని అభిప్రాయం వ్యక్తం చేసారు. యూట్యూబర్స్ సామాజిక బాధ్యతగా సందేశాత్మక లఘు చిత్రాలు నిర్మించాలని సూచించారు. చిత్ర దర్శకుడు చంద్రపాల్, నటీనటులు మేజిక్ రాజా, పోతు శంకరయ్య, అంజిబాబు, సిరిపురం శ్రీనివాస్, రజిత, సతీష్, శ్రీలతకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇప్టా జాతీయ సమితి సభ్యులు కవ్వంపల్లి స్వామి, సీనియర్ పాత్రికేయులు దయానంద్ గాంధీ, మాజీ ట్రాన్స్కో ఏడిఈ వెంకటేశ్వర్లు, ప్రముఖ న్యాయవాది వేల్పుల మురళీధర్ యాదవ్, మేజిక్ హరి, అశోక్ వేముల తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విప్ విజయరమణారావుకు పాలాభిషేకం చేసిన నాయకులు

**పెద్దపల్లి/ ఓదెల సెప్టెంబర్25(అక్షరం న్యూస్)**

సబ్ స్టేషన్ మంజూరు చేసినందుకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు చేసుకున్న నాయకులు ఓదెల మండలంలోని రూప్ నారాయణపేట గ్రామంలో 4.14 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు మంజూరు చేయించినందుకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు సర్పంచ్ బొంగోని రమ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రూప్ నారాయణపేట గ్రామంలో 4.14 కోట్ల తో 33/11 కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి తెలంగాణ విద్యుత్ సబ్‌స్టేషన్ నేషనల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సబ్ స్టేషన్ నిర్మిస్తున్నట్టు ఆర్డర్ కాపీ జారీ చేసిందని ఈ నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యే విజయరమణారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అంతే కాకుండా రైతులకు ఎలాంటి లో వోల్టేజ్ సమస్య లేకుండా అన్ని సమస్యలు పరిష్కరించేందుకు ఈ సబ్ స్టేషన్ ఏర్పాటు చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొంగొని రమా శ్రీనివాస తో పాటు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సర్పంచ్ ఆవాల ప్రసాద్ అంబాల కొమురయ్య పడాల రాజు రాగిడి శ్రీనివాసరెడ్డి సింగల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ సర్పంచ్ అంకం రమేష్ నీళ్ల శ్రీనివాస్ రాగిడి రవీందర్ రెడ్డి, కట్కూరు సమ్మిరెడ్డి జిల స్వప్న సంతోష్ మరియు ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు



# పరామర్శ

**పెద్దపల్లి /ఓదెల: సెప్టెంబర్25(అక్షరం న్యూస్)**

ఓదెల మండలం అభిడిపల్లె గ్రామానికి చెందినదొంగల శ్రీకాంత్ యాదవ్ తల్లి దొంగల కొమురమ్మ ఆకస్మికంగా మృతి చెందడంతో, మృతురాలి స్వగ్రామమైన అబిడ్డిపల్లె గ్రామానికి వెళ్లిన మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలియపరచిన బీజేపీ రామగుండమ అసెంబ్లీ ఇంచార్జి.. బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యకరాలు.కందుల సంధ్యారాణి ఈ సందర్భంగా కొమురమ్మ మృతికి సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు.. కార్యకర్తలు. పుల్లూరి పృథ్వీరాజ్ టోట్ల సతీష్ యాదవ్.తీర్తల కుమారుస్వామి .దాత రాకేష్.రాజేంద్ర ప్రసాద్. రాజేష్. రాజు. కృష్ణ. పవన్. కృష్ణ.. శ్రీనివాస్. సదన్.అభిలాష్. విష్ణు. తదితరులు పాల్గొన్నారు



# పెద్ద టాక్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డు అందజేత

**మద్నూర్ / సెప్టెంబర్ 25 (అక్షరం న్యూస్ కామారెడ్డి):**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పెద్ద టాక్లి గ్రామంలో . మింకరే కిషన్‌కు స్మార్ట్ రేషన్ కార్డును వార్డు సభ్యుడు నాగనాథ్ పటేల్, విలాస్ గైక్వాడ్ అందజేశారు.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందుతున్న సంక్షేమ ప్రయోజనాలను మరింత సులభంగా అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. తెలంగాణ ప్రభుత్వం 2026 ఆగస్టు 15న రాష్ట్రవ్యాప్తంగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించినట్లు అధికారికంగా వెల్లడించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు థారోటే సూర్యకాంత్, విలాస్ గైక్వాడ్, కార్బోరి అమ్జాద్ పటేల్, నారాయణ గోండా, బస్వంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



# 29వ డివిజన్ సమస్యలపై కౌన్సిల్‌లో కార్పొరేటర్ రజిని గళం

**జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో 29వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని తన డివిజన్‌లో నెలకొన్న పలు సమస్యలను ప్రస్తావించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులు వెంటనే పరిష్కరించాలని కోరారు. 29వ డివిజన్‌లో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, పైపులైను పగిలి నెలలు గడుస్తున్నా మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని పేర్కొంటూ, మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనమైన లింగాపూర్ గ్రామ అభివృద్ధిపై కూడా ఆమె ప్రశ్నించారు. గ్రామం కార్పొరేషన్‌లో కలిస్తే అభివృద్ధి జరుగుతుందని చెప్పారని, అయితే ఇప్పటివరకు కనీస అభివృద్ధి పనులు కూడా ప్రారంభం కాలేదని అన్నారు. లింగాపూర్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. లింగాపూర్ గృహనిర్మాణ మండలి పరిధిలోని పలు కాలనీల్లో 28, 29వ డివిజన్లకు చెందిన కుటుంబాలు నివసిస్తున్నందున పారిశుధ్య సిబ్బంది కొరత ఏర్పడిందని తెలిపారు. కాలనీల పరిశుభ్రతకు ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే అదనపు పారిశుధ్య సిబ్బందిని నియమించాలని కోరారు. అలాగే అవసరమైన సమయంలో జేసీబీ, బ్లేడ్ ట్రాక్టర్లు అందుబాటులోకి రాకపోవడంతో అభివృద్ధి, పారిశుధ్య పనులకు ఆటంకం కలుగుతోందని తెలిపారు. సమస్యలను గుర్తించి అవసరమైన సమయంలో యంత్రాలను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్పొరేటర్ రజిని ప్రస్తావించిన సమస్యలపై శాసనసభ్యుడు, మేయర్ స్పందిస్తూ త్వరలోనే ఆయా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# అన్నదానంలో కుల వివక్ష?

- ఇమాంబాద్ ఘటనపై సమగ్ర విచారణ జరపాలి.
- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్

**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబరు 25/అక్షరం న్యూస్:-**

సిద్దిపేట పట్టణంలోని ఇమాంబాద్‌లో ఈ నెల 22న నిర్వహించిన వినాయక అన్నదాన కార్యక్రమంలో దళితుల పట్ల కులవివక్షకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి నిజమని తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో ఎస్సీలకు ఒకవైపు బీసీ, ఓసీలకు మరోవైపు వేర్వేరుగా భోజనాలు వడ్డించినట్లు ఆరోపణలు వచ్చాయని తెలిపారు. ఈ విషయాన్ని ఓ యువకుడు ప్రశ్నిస్తూ వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడంతో ఘటన వెలుగులోకి వచ్చిందన్నారు. కులం పేరుతో మనుషులను వేరు చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. కులవివక్షను ప్రశ్నించిన యువకుడికి రక్షణ కల్పించాలని ఘటనపై అధికారులు సమగ్రంగా దర్యాప్తు చేయాలని కోరారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దళిత సమాజంపై సామాజిక మాధ్యమాల్లో అవమానకర వ్యాఖ్యలు చేసే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాలు, పట్టణాలు, దేవాలయాలు, పాఠశాలలు, అన్నదాన కార్యక్రమాల్లో కులవివక్షకు తావులేకుండా ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీల హక్కులు, రిజర్వేషన్లు, అట్రాసిటీ చట్టం పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ సమానంగా గౌరవించడమే రాజ్యాంగం చూపిన మార్గమన్నారు. ఇమాంబాద్ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి విచారణ జరపాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రకాష్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాస్వామ్య పద్ధతిలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్, వేముల జగదీష్, అందె పాల్సన్, కొయ్యడ గణేష్ తదితరులు పాల్గొన్నారు.




# బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సీఐటీయూ మద్దతు

**జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ :**

దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు, అధికారులు సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో చేపట్టనున్న సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం ఎన్టీపీసీ ప్రాంతంలోని ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖల వద్ద సీఐటీయూ నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్. బిక్షపతి మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులకు వారానికి ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉత్పాదకత ఆధారిత ప్రోత్సాహక పథకం అమలులో ఏకపక్ష వైఖరిని విడనాడాలని, 12వ వేతన ఒప్పందంలో పరిష్కారం కాని మిగిలిన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న ప్రభుత్వ బ్యాంకింగ్ రంగాన్ని ప్రైవేటీకరించే విధానాలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో 28 ప్రభుత్వ రంగ బ్యాంకులు 12కు తగ్గించబడ్డాయని, మరోసారి బ్యాంకుల విలీనానికి ప్రతిపాదనలు వస్తున్నాయని తెలిపారు. ప్రత్యేక చట్టం ద్వారా ఏర్పాటైన ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను సైతం ప్రైవేటీకరణ వైపు నడిపించే చర్యలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. బ్యాంకు ఉద్యోగులు, అధికారులు తమ హక్కులు, డిమాండ్ల సాధనతో పాటు ప్రభుత్వ బ్యాంకింగ్ రంగ పరిరక్షణ కోసం చేపడుతున్న సమ్మెకు ప్రజలు, కార్మికులు మద్దతు ఇవ్వాలని బిక్షపతి కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎం. రామాచారి తదితరులు పాల్గొన్నారు.



# దేశంలో వ్యవసాయ పరిరక్షణ కు, రైతాంగ హక్కుల కోసం పోరాడేది.ఏఐకెఎస్

**రైతులు పండించిన ప్రతి పంటకు ప్రభుత్వం స్వామినాథన్ సిఫార్స్ మేరకు మద్దతు ధర కల్పించాలి.**

**సీతారామ డిస్ట్రిబ్యూటర్ కెనాల్ కాలువలు వెంటనే నిర్మించి జిల్లా రైతాంగానికి సాగు నీరు అందించాలి.**

**భారీ వర్షాల కారణంగా కొట్టుకుపోయిన పంటలను గుర్తించి రైతులకు నష్ట పరిహారం అందించాలి.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి/ సెప్టెంబర్ 25/ అక్షరం న్యూస్:**

దేశ వ్యాప్తంగా వ్యవసాయ పరిరక్షణ కై దేశ రైతాంగ సమస్యల పై పోరాటాలు నిర్వహించేది ఏఐకెఎస్ సంఘం మాత్రమేన అన్నవరపు సత్యనారాయణ అన్నారు.నవంబర్ 15-18 న జరిగే అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహా సభల విజయ వంతం కోరుతూ శు క్రవారం మండల కేంద్రములోని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రాయల్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన సెమినార్ లో ముఖ్య అతిథిగా అన్నవరపు సత్యనారాయణ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహా సభలు నల్లగొండ పట్టణంలో ఘనంగా జరగబోతున్నాయని ఈ మహా సభల్లో దేశ రైతాంగ సమస్యల పై అనేక తీర్మానాలు ప్రవేశ పెడతారని అన్నారు. దేశంలోని రైతాంగం ఎదుర్కుంటున్న సమస్యల పై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తుతుందని తెలిపారు. విదేశీల నుంచి పత్తి దిగుబడి దేశంలో పెరుగుతుందని దేశ రైతాంగానికి పత్తి పంట కు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ములకలపల్లి మండలంలో సారవంతమైన భూములు ఈ ప్రాంతంలో పంటలు అధికంగా దిగుబడి వచ్చే అవకాశం ఉన్న ప్రాంతమని అన్నారు. మండలంలోని పామాయిల్ సాగు విస్తరణకు రైతాంగం కృషి చేయాలని పిలుపునిచ్చారు. నకిలీ పామాయిల్ మొక్కలు అరికట్టి ప్రభుత్వం రైతులకు పామాయిల్ మొక్కలు వెంటనే అందజేయాలన్నారు. పామాయిల్ గెలలకు మద్దతు కల్పించి పామాయిల్ రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహా కార్యదర్శి కార్యదర్శి కొక్కెరపాటి పుల్లయ్య మాట్లాడుతూ...లి ఎరువుల బుకింగ్ యాప్ ను తక్షణమే రద్దు చేసి పాత పద్ధతిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తి విఫలం చెందయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన వరి పంటకు బోనాస్ రెండు పంటలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు రైతాంగానికి అనేక హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను మోసం చేస్తుతుందని ఆరోపించారు. మండలంలోని యూరియా కొరతతో రైతులు అనేక ఇబ్బందులు





ఎదుర్కొంటున్నారని యూరియా ను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు యలమంచి వంశీ కృష్ణ మాట్లాడుతూ... నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ సంపదను కార్పొరేట్ బడా పారిశ్రామిక పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నారని అన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను పెట్టుబడి దారుల చేతులల్లో కట్టాబెట్టె ప్రయత్నం జరుగుతోందని కుట్ర ను అరికట్టాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం దేశ రైతాంగ సమస్యల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. నవంబర్ 15-18 వరకు నల్లగొండ లో జరిగే అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహా సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన వెంకటేశ్వర్లు, దొడ్డ లక్ష్మీ నారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, ఊకంటి రవికుమార్,గోపగాని లక్ష్మీ నరసయ్య, భూక్యా శ్రీదేవి, రైతులు కరుటూరి కృష్ణ,దేవస్వామి,హర్యి, శ్రీనివాసరావు,తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు గౌరీ నాగేశ్వరరావు,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మాలోతు రావూజ, నిమ్మల మధు, రవీందర్,శ్రీరాములు,రాఘవయ్య, శనగాని వినోద్,తేజవత్ జగ్గు, హేమని, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో రామగుండం అర్బన్ చాలెంజ్ ఫండ్ తో రూపురేఖలే మారిపోతాయి

## రామగుండం నగరపాలక సంస్థ కౌన్సిల్ మీటింగ్ లో ఎమ్మెల్యే









**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నగరంలో 20 ఎకరాల్లో ఇందిరమ్మ టవర్లు నిర్మించబోతున్నామని స్థానిక శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ ప్రకటించారు . శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశానికి ఎక్స్ అఫిషియో సభ్యుడి హోదాలో హాజరైన ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ మహా నగరంలో నిర్మిస్తున్న మాదిరిగా రామగుండం లో ఇందిరమ్మ టవర్స్ బహుళ అంతస్తుల భవనాల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు . లబ్ధిదారులకు ఇందిరమ్మ పథకం ద్వారా రూ 5.00 లక్షలు మంజూరు చేయడంతో పాటు అదనంగా మరో రూ 5.00 లక్షలు రుణం ఇప్పించి ప్రభుత్వమే ఈ భవనాలు నిర్మించి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. రామగుండం జెన్ కో సిటీ , ఫెర్టిలైజర్ సిటీ , ఎన్ టి పి సి టౌన్ షిప్ , గోదావరి ఖని సిటీలు నలభయ్ ఏళ్ల క్రితమే ఇప్పటి గేటెడ్ కమ్యూనిటి లుగా అవతరించాయని అన్నారు. మహా నగరం గా ఎప్పుడో మారాల్సిన నగరం గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ రంగ సంస్థల సి ఎస్ ఆర్ నిధులు సుమారు 2,000 కోట్లు ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లడంతో వెనుకబడి పోయిందని అన్నారు. తాను ముఖ్యమంత్రి , మంత్రుల వద్ద ఉన్న సన్నిహిత సంబంధాలతో అన్ని శాఖల నుండి రామగుండం నగరానికి నిధులు మంజూరు చేయిస్తూ ఉండడంతో ప్రస్తుతం అభివృద్ధి చురుగ్గా సాగుతున్నదని అన్నారు. నగర పాలక సంస్థ ద్వారా రూ 600 కోట్లు ఇతర శాఖల ద్వారా మరో రూ 600 కోట్లతో భవిష్యత్తులో జాతీయ , అంతర్జాతీయ స్థాయి ఖ్యాతి గడించేలా రామగుండం ను తీర్చిదిద్దాలనే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. నియోజక వర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని స్వంత ఇల్లు లేని పేదలకు ఇస్తామని అన్నారు . గత ప్రభుత్వ హయాంలో ఏ వసతి లేకుండా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తే తాను ఎం ఎల్ ఎ గా ఎన్నికయిన తరువాత రూ 40 కోట్లు వెచ్చించి మౌళిక వసతుల కల్పన చేసి నివాస యోగ్యంగా తీర్చిదిద్దామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎంపిక చేసిన లబ్దిదారులకే వాటిని కేటాయించడం జరిగిందని అన్నారు. పక్ష పాత రహితంగా, పార్టీల కతీతంగా పేదల సంక్షేమానికి తాము కట్టుబడి పని చేస్తున్నామనడానికి ఇదే నిదర్శనమని అన్నారు. జి ఓ 76 ద్వారా అలాగే ప్రభుత్వ , ప్రభుత్వ రంగ సంస్థల ఖాళీ స్థలాల్లో నివసిస్తున్న వారికి ఇండ్ల పట్టాలు ఇప్పిస్తామని అన్నారు. రామగుండం నగరాన్ని పరిశుభ్ర నగరం గా తీర్చి దిద్దడం లో ప్రతి ఒక్కరు తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ చొరవతో , మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేస్తూ రామగుండం అభివృద్ధికి చేయూత నందిస్తున్నారని అన్నారు . 15 వ ఆర్థిక సంఘం టైడ్ , అన్ టైడ్ నిధులు రూ 15 కోట్ల 47 లక్షల 28 వేలు , ట్రాన్స్ ఫర్ డ్యూటి ఫండ్ రూ 13 కోట్ల 13 లక్షల 70 వేలు . ఎల్ ఆర్ ఎస్ , జనరల్ ఫండ్ , డిస్ట్రిక్ట్ ఫండ్స్ కలిపి రూ 9 కోట్ల 67 లక్షల 13 వేలు , సి ఎస్ ఆర్ ( ఎన్ టి పి సి ) ఫండ్స్ రూ 6 కోట్ల 11 లక్షల 85 వేలు , సి ఎస్ ఆర్ ( సింగరేణి ) ఫండ్స్ 1 కోటి రూపాయలు , డి ఎం ఎఫ్ టి నిధులు రూ 31 కోట్ల 94 లక్షల 81 వేలు, యు ఐ డి ఎఫ్ కు సంబంధించి రూ 50 కోట్లు , టి యు ఎఫ్ ఐ డి సి కి సంబంధించి రూ 100 కోట్లు, అసిస్టెన్స్ టు ది మునిసిపల్ కార్పొరేషన్ కింద రూ 20.00 కోట్లు , యు ఐ డి ఎఫ్ వాటర్ సప్లయ్ స్కీమ్ కింద 88 కోట్ల 90 లక్షలు అమృత్ 2.0 కింద రూ 245 కోట్లతో వాటర్ సప్లయ్ ఇంప్రూవ్ మెంట్ తదితర పనులు ప్రస్తుతం పురోగతి లో ఉన్నాయని అన్నారు. తమ పాలక వర్గం వచ్చిన తరువాత “ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక “ కార్యక్రమం పూర్తి సాచ్యురేషన్ మోడ్ లో అన్ని డివిజన్ లలో చేపట్టి అన్ని ప్రదాన డ్రెయిన్లలో పూడిక తొలగింపు పనులు నిర్వహించడంతో నీళ్ళు సాఫీగా ప్రవహించి ఈ సారి వరద ముప్పుతప్పిందని అన్నారు. సానిటేషన్ పై కూడా ప్రత్యేక దృష్టి సారించి స్పెషల్ డ్రైవ్ చేపట్టడంతో ఈ సారి చికెన్ గున్యా , డెంగ్యూ వంటి అంటువ్యాధులు వ్యాపించలేదని అన్నారు.త్వరలో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ తో రామగుండం నగర రూపు రేఖలు మారబోతున్నాయని అన్నారు. రూ 120 కోట్లతో స్టార్మ్ వాటర్ డ్రెయిన్స్ ,రూ 25 కోట్లతో కమర్షియల్ కాంప్లెక్స్ ,రూ 30 కోట్లతో 7.5 మెగా వాట్ల సోలార్ పవర్ ప్లాంట్ , రూ 135 కోట్లతో 55 ఎం ఎల్ డి సామర్థ్యం కలిగిన వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ఇంకా అలాగే రూ 152 కోట్లతో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ , డంపింగ్ యార్డ్ లో బయో మైనింగ్ ప్లాంట్ కూడా ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. అభివృద్ధి తొ పాటు సంక్షేమ కార్యక్రమాలు కూడా చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. ఆర్ ఎఫ్ సి ఎల్ తమ ఆస్తులకు సంబంధించి రూ 18.00 కోట్ల స్టాంప్ డ్యూటీ చెల్లిస్తే ఈ నిధులను నాటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఒక జి ఓ ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు ఆ నిధులను మళ్లించుకొని పోయిందని అన్నారు. ఇటీవల ఎన్ టి పి సి సంస్థ క్వార్టర్ లకు కూడా స్టాంప్ డ్యూటి రూ 20 కోట్లు చెలిస్తే మన ఎం ఎల్ ఎ చొరవతో నగర పాలక పాలక సంస్థ ఖాతాలో జమ అయ్యాయని అన్నారు. కాగా గతంలో పోల్స్ వేసి వైర్ లాగ కుండా బిల్లులు తీసుకున్నారని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఉన్నత స్థాయి అధికారులతో ఒక కమిటీ వేసి విచారణ జరిపి ఆ నివేదిక ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కాలుష్యం తో బాధ పడుతున్న వీర్ల పల్లి గ్రామస్తుల కోసం ఎం ఎల్ ఎ సహకారంతో మొదటగా ఇందిరమ్మ టవర్స్ నిర్మాణశీ చేపట్టే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 31 అంశాలు ప్రవేశ పెట్టగా నెలవారీ నీటి ఛార్జీలు పెంచాలనే 20 వ అంశాన్ని ముందుగానే ప్రక్కకు పెట్టి వాయిదా వేశారు. మిగిలిన అన్ని అంశాలను ఆమోదించారు.సమావేశంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య తో పాటు కార్పొరేటర్లు , నగర పాలక సంస్థ కమిషనర్ , అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) జె. అరుణ శ్రీ , వివిధ శాఖల , ప్రభుత్వ రంగ సంస్థల అధికారులు పాల్గొన్నారు.

# బత్తుల అంజి ఆధ్వర్యంలో ఘనంగా మహాగణపతి నవరాత్రులు

## హాజరైన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, డిప్యూటీ మేయర్ లలిత కుమారి

## అన్నప్రసాద వితరణ ప్రారంభించిన జారే

## అర్చక దంపతులకు ఘన సన్మానం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/సెప్టెంబర్ 25/అక్షరం న్యూస్:**

మండల కేంద్రంలో మాజీ జెడ్పీటీసీ, భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు బత్తుల అంజి వీధిలో కొలువుదీరిన శ్రీ మహాగణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక శోభతో ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు విశేష పూజలు, అభిషేకాలు, నిత్య హారతులు నిర్వహించి భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు. ముగింపు వేడుకల సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలతో మార్మోగింది.

**స్వామివారి సేవలో ప్రముఖులు:**

ఈ వేడుకలకు అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ, కొత్తగూడెం డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి ముఖ్య అతిథులుగా హాజరై మహాగణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన భారీ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తూ నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన బత్తుల అంజిని, గ్రామ ప్రజలను అభినందించారు. శ్రీ మహాగణపతి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అర్చక దంపతులకు సారె సమర్పణ: నవరాత్రుల్లో పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజారి సత్యప్ప దంపతులను కాంగ్రెస్ నాయకులు బత్తుల అంజి-గీత దంపతులు శాలువాలతో ఘనంగా సన్మానించి, సంప్రదాయబద్ధంగా సారె అందజేశారు. దర్శనానికి విచ్చేసిన మహిళా భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులు స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు





సుగుణారెడ్డి, దున్నపోతుల మణి, ధర్మాసోత్ నరేష్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఊకంటి గోపాలరావు, జిల్లా, మండల పార్టీ అధ్యక్షులు జహీర్, జిల్లా ఉపాధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్, సీపీఐ రాష్ట్ర నాయకుడు నరాటి ప్రసాద్, స్థానిక సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బిఎంఎస్ కార్యాలయంలో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

**జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :**

గోదావరిఖని బీఎంఎస్ కార్యాలయంలో కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకులు, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ ముఖ్య అతిథిగా హాజరై దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్. కుమార్ మాట్లాడుతూ ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ భావనలతో సమాజంలోని చివరి వ్యక్తికి అభివృద్ధి ఫలాలు అందేలా దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చేసిన కృషి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ పేదలు, బడుగు, బలహీన వర్గాల కోసం సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షులు గుండెబోయిన భూమయ్య, లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, సింగరేణి కోల్ మైన్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య, బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ సుల్వ లక్ష్మీనారాయణ, పెద్దపల్లి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సుల్వ పద్మ, అందె రాజకుమార్, బుంగ మహేష్, పుప్పాల కుమార్, వేల్పూరి రాజయ్య, బూడిద హర్ష, నడిగొట్టు రాజేందర్, ఆంజనేయులు, శంభోజు సురేష్, ఆకునూరి రమేష్, తిరుపతి, కే. సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను తప్పించాలి... కె ఆర్ డిమాండ్

**జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :**



ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తప్పించి, ఆయన నాయకత్వంలో జరిగిన ఎన్నికలపై సమగ్ర సమీక్ష నిర్వహించాలని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కె. రాజన్న డిమాండ్ చేశారు. ప్రజల ఓటు హక్కు, పౌర హక్కులను పరిరక్షించి పునరుద్ధరించాలని కోరారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో రాజన్న మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం తన అధికార పరిధిని, రాజ్యాంగ పరిమితులను ఉల్లంఘిస్తూ వ్యవహరిస్తోందనే ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్నారు. ముగ్గురు ఎన్నికల కమిషనర్లలో ఇద్దరు పలు సందర్భాల్లో నిర్ణయాలపై అధికారికంగా అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ పరిణామాలపై స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ పేరుతో చేపట్టిన ప్రక్రియలో పేదలు, వలస కార్మికులు, మైనారిటీలు, అణగారిన వర్గాలకు చెందిన అనేక మంది ఓటు హక్కు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని రాజన్న ఆరోపించారు. ఈ ప్రక్రియ ద్వారా ప్రభావితమైన ఓటర్ల జాబితాల ఆధారంగా జరిగిన ఎన్నికలపై కూడా సమీక్ష నిర్వహించాలని కోరారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై తక్షణమే అభిశంసన ప్రక్రియ ప్రారంభించాలని, ఎన్నికల సంఘంలోని నిర్ణయాల్లో భాగస్వాములైన సీనియర్ అధికారులపై కాలపరిమితితో కూడిన స్వతంత్ర దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణను తక్షణమే నిలిపివేయాలని కోరారు. ఎన్నికల సంఘం స్వతంత్రత, పారదర్శకత, జవాబుదారీతనానికి రాజ్యాంగపరమైన రక్షణ కల్పించేలా రాజ్యాంగ సవరణ చేయాలని అన్నారు. ప్రజల రాజకీయ, పౌర హక్కుల పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య శక్తులన్నీ ఐక్యమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఈ నరేష్ చిలుక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కోతుల రాజ్యం... ప్రజల బతుకులు బందీ!

## వీధుల్లో వానరాల స్వైరవిహారం.. ఇళ్లలోకి చొరబాట్లు

## చిన్నారులు, వృద్ధులకు భయం.. ఆస్తుల ధ్వంసం .

## ఓ సర్పంచ్ పై దాడి . ప్రజావాణిలో కోతుల నివారణకు దరఖాస్తు. అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

**పెద్దపల్లి ఓదెల సెప్టెంబర్ 25**

**అక్షరం న్యూస్**

ఓదెల మండలంలో పలు గ్రామాలలోకోతుల బెడద రోజురోజుకూ మితిమీరుతోంది. వీధుల్లో గుంపులుగా సంచరిస్తున్న కోతులు ప్రజలపైకి దూసుకెళ్తుండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలు, ఇంటి సామగ్రిని ఎత్తుకెళ్లడమే కాకుండా వస్తువులను ధ్వంసం చేస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ప్రజలు మండిపడుతున్నారు.



**ఇళ్లపై కోతుల దండయాత్ర**



ఉదయం లేచింది మొదలు ఇంటి తలుపులు, కిటికీలు మూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. తలుపులు తెరిచి ఉంచితే చాలు.. కోతులు ఇళ్లలోకి చొరబడి నానా హంగామా చేస్తున్నాయి. ఆహారం కోసం వంటగదుల్లోకి ప్రవేశిస్తూ వస్తువులను చిందరవందర చేస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. చిన్నారులు బయటకు రావాలంటేనే భయంకోతుల గుంపులు వీధుల్లో తిరుగుతుండటంతో చిన్నారులను ఒంటరిగా బయటకు పంపేందుకు తల్లిదండ్రులు జంకుతున్నారు. వృద్ధులు, మహిళలు సైతం వీధుల్లో నడవాలంటే భయపడే పరిస్థితి ఏర్పడింది. కోతులను తరిమేందుకు ప్రయత్నిస్తే అవి ఎదురుదాడికి దిగుతున్నాయని గతంలో జీలకుంట సర్పంచ్ పై కోతులు దాడి చేయడంతో ప్రజావాణిలో కోతుల నివారణకు దరఖాస్తు కూడా చేసుకున్న వైనం చూసిందే అంతేకాకుండా గతంలో ఓ గీతా కార్మికుడు తాడిచెట్టు ఎక్కుతుండగా కోతులు చెట్టుపై ఉండి బెదిరించడంతో గీతా కార్మికులు తాటి చెట్టు పై పడి మృతి చెందిన ఘటన ప్రజల్లో ఉంది అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులు ఎన్నో.. చర్యలు శూన్యం! సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడే వరకు అధికారులు స్పందించరా? అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి కోతుల బెడదకు అడ్డుకట్ట వేయాలని, ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రజలకు రక్షణ కల్పించాలని పలు గ్రామాల వాసులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే రేపటి రోజుల్లో ఈ సమస్య మరింత తీవ్రమై ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# చంటయ్యపల్లి రోడ్డు సమస్యకు పరిష్కారం

## - మంత్రి పొన్నం ప్రత్యేక చొరవతో రోడ్డు పనులు ప్రారంభం..

**హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 25/అక్షరం న్యూస్:**

మండలంలోని చంటయ్యపల్లి గ్రామంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. బీసీ సంక్షేమం, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో రోడ్డు పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు పోచంపల్లి రాజిరెడ్డి కొబ్బరికాయ కొట్టి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పోచంపల్లి రాజిరెడ్డి మాట్లాడుతూ.. చంటయ్యపల్లి గ్రామస్థులు ఎదుర్కొంటున్న రోడ్డు సమస్యను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన ప్రత్యేకంగా స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి మంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. రోడ్డు పనులు ప్రారంభం కావడంతో గ్రామస్థుల చిరకాల సమస్యకు పరిష్కారం లభించిందని పేర్కొన్నారు. రోడ్డు పనులు ప్రారంభం కావడంతో చంటయ్యపల్లి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, మాజీ ఎంపీపీ బొజ్జపూరి అశోక్ ముఖర్జీ, కాంగ్రెస్ మండల యువజన అధ్యక్షుడు జక్కుల అనిల్, పిడిశెట్టి కనకయ్యతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు



# గణ నాతుడు లడ్డూ దక్కించుకున్న ఎంబల్వార్ వైష్ణవి రవి కుమార్ సున్నాప్

**మద్నూర్ / సెప్టెంబర్ 25 (అక్షరం న్యూస్ కామారెడ్డి):**





మద్నూర్ మండలంలోని మెనూర్ గ్రామం వై.ఎస్.ఆర్. కాలనీలో బాలల యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ ఉత్సవాల వేలం పాటలో మెనూర్ గ్రామానికి చెందిన ఎంభాల్వార్ వైష్ణవిరవి కుమార్ సున్నాప్ నూతన దంపతులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ స్వామి లడ్డూను రూ. 23,000లకు వేలం పాటలో దక్కించుకున్నారు. లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న ఎంభాల్వార్ లక్ష్మి, వైష్ణవిరవి కుమార్ సున్నాప్, ఎంభాల్వార్ వైభవి కుటుంబ సభ్యులను బాలల యూత్ గణేష్ మండలి సభ్యులు అభినందించారు. నూతన దంపతులు వైష్ణవిరవి కుమార్ సున్నాప్ కుటుంబ సభ్యులకు గణపతి స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, వారు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని మండలి సభ్యులు ఆకాంక్షించారు. ఎంభాల్వార్ లక్ష్మి కుటుంబ సభ్యులు ప్రతి సంవత్సరం గణపతి పండుగ సందర్భంగా నిర్వహించే వేలం పాటల్లో పాల్గొంటూ భక్తిని చాటుకుంటున్నారని తెలిపారు. అంతేకాకుండా గతంలో కూడా బాలల యూత్ గణేష్ మండపంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు సేవలందించినట్లు మండలి సభ్యులు గుర్తుచేశారు. గణేష్ స్వామి ప్రసాదాన్ని వేలంలో దక్కించుకోవడం ద్వారా కుటుంబ సభ్యులు చూపిన భక్తి, సేవా భావాన్ని మండలి సభ్యులు ప్రశంసించారు. గ్రామంలో గణేష్ ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సోదరభావాన్ని పెంపొందించేలా కొనసాగుతున్నాయని తెలిపారు.

## లంచం ఇస్తేనే పెన్షన్ ఫైలు ముందుకు.. ముగ్గురు సస్పెన్షన్

- లంచం కోసం పెన్షన్ ఫైలు పెండింగ్.. ముగ్గురిపైవేటు
- పింఛను ఫైలులో ముడుపుల బాగోతం.. కలెక్టర్ కఠిన చర్యలు



సూర్యాపేట,టౌన్ సెప్టెంబర్ 25: అక్షరం న్యూస్

పదవీ విరమణ పొందిన ఉద్యోగిణి పింఛను ఫైలు ముందుకు పంపేందుకు లంచం డిమాండ్ చేసిన ముగ్గురు ఉద్యోగులపై జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చర్యలు తీసుకున్నారు. సీనియర్ అసిస్టెంట్ జి. రవివర్మ, జూనియర్ అసిస్టెంట్ బి. యాదగిరి, అటెండర్ బి. రాములను సస్పెండ్ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.సూర్యాపేట జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖలో పనిచేసిన ఓ ఉద్యోగిణి గత మార్చిలో పదవీ విరమణ పొందారు. ఆమెకు రావాల్సిన పింఛను, పదవీ విరమణ ప్రయోజనాల ఫైలును సంబంధిత ఉద్యోగులు పై కార్యాలయానికి పంపించకుండా నిర్లక్ష్యం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి.ఫైలు ముందుకు కదలాలంటే పెద్ద మొత్తంలో లంచం ఇవ్వాలని ఉద్యోగులు డిమాండ్ చేసినట్లు బాధితురాలు ఆరోపించారు. లంచం ఇచ్చేందుకు నిరాకరించడంతో నెలల తరబడి ఫైలు పెండింగ్‌లో ఉంచారని కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఫిర్యాదుపై స్పందించిన కలెక్టర్ సమగ్ర విచారణకు ఆదేశించారు. విచారణలో లంచం డిమాండ్ చేసినట్లు, విధుల్లో నిర్లక్ష్యం వహించినట్లు తేలడంతో ముగ్గురు ఉద్యోగులను సస్పెండ్ చేశారు. ఈ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ అధికారిణిపై కూడా సమగ్ర విచారణ జరపాలని ఆదేశించారు.ప్రజలను, విశ్రాంత ఉద్యోగులను కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ లంచాల కోసం వేధిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

## దీన్‌దయాల్ ఉపాధ్యాయ ఆశయాలను కొనసాగించాలి

- జమ్మికుంటలో ఘనంగా జయంతి వేడుకలు



కరీంనగర్/జమ్మికుంట/, సెప్టెంబర్ 25/అక్షరం న్యూస్: భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు, ప్రముఖ రాజకీయ తత్వవేత్త పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను జమ్మికుంట పట్టణ బీజేపీ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దీన్‌దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు అందాలని, అట్టడుగు వర్గాల సంక్షేమమే దేశ అభివృద్ధికి పునాది కావాలని ఏకాత్మ మానవతావాద సిద్ధాంతాన్ని ప్రతిపాదించారని తెలిపారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నారని తెలిపారు.

దీన్‌దయాల్ ఉపాధ్యాయ సేవా, త్యాగ స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు నిరంతరం కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఓబీసీ అధ్యక్షులు ఆకుల రాజేందర్, బిజెపి యువత మోర్చా పట్టణ అధ్యక్షులు తుర్పాటి శంకర్, కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, బచ్చు శివన్న, కైలాసకోటి గణేష్, రాచపల్లి ప్రశాంత్, అప్పం మధు, ఆకుల తిరుపతి, వొల్లాల సతీష్, ముకుందా సుధాకర్, అప్పాల రవీందర్, యాంసాని సమ్మయ్య, పనికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బానాజీ పేటలోబెల్టు షాపులు నిర్వహించవద్దు

- గ్రామసభలో ప్రజలుతీర్మానం



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబర్ 25 :

గ్రామంలో బెల్టు షాపుల ద్వారా విచ్చలవిడిగా మద్యం విక్రయించడాన్ని నిలిపివేయాలని కోరుతూ మండలంలోని బానాజీ పేట గ్రామస్తులు గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానించింది. శుక్రవారం సర్పంచ్ గైని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. బెల్ట్ షాపుల ద్వారా గ్రామ ప్రజలు యువకులు మద్యం సేవించి అనారోగ్యానికి గురవుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు, సంపూర్ణ మద్యపాన నిషేధం గ్రామంగా తీర్చిదిద్దుటకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు సమావేశంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కుల పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో గణేష్ నిమజ్జనం చేసిన అశోక్ పటేల్ కుటుంబ సభ్యులు






మద్నూర్ / సెప్టెంబర్ 25 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

మద్నూర్ మండలం మెనూర్ గ్రామానికి చెందిన అశోక్ పటేల్ (కండక్టర్) కుటుంబ సభ్యులు గణేష్ నిమజ్జన వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా ఇంట్లో గణేశుడిని ప్రతిష్ఠించి 11 రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహిస్తూ భక్తి భావాన్ని చాటుకున్నారు.నిమజ్జనం చివరి రోజున అశోక్ పటేల్ భార్య సునీత పటేల్, వారి కుమార్తెలు ప్రియా దర్శిక పాటిల్, ప్రణతి పాటిల్ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి హారతులు ఇచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులు భక్తి శ్రద్ధలతో గణేశుడిని నిమజ్జనానికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ, భక్తి భావంతో నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా గణేశుడిని భక్తిశ్రద్ధలతో పూజించి, ఎలాంటి ఆటంకాలు లేకుండా నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా పూర్తి చేసుకున్నారు.

## ప్రతిభ చూపిన విద్యార్థినికి రూ. లక్ష బహుమతి

- పదో తరగతి ప్రతిభకు శ్రీరామ్ లైఫ్ 'చదువుకో తెలంగాణ' పురస్కారం.



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 25/అక్షరం న్యూస్: పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన మాచాపూర్ జిల్లా ప రిషత్ హైస్కూల్ విద్యార్థినికి అరుదైన గౌరవం దక్కింది. ఎల్లారెడ్డి మండలకేంద్రంలోని మల్లయ్యపల్లి గ్రామానికి చెందిన బోనగిరి అంజయ్య కుమార్తె బోనగిరి నందిని ప దవతరగతి పరీక్షల్లో ఎల్లారెడ్డి నియోజకవర్గ టాపర్‌గా నిలిచి రూ.లక్ష ఉపకార వేతనం అందుకున్నారు. శ్రీరా మ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'చదు వుకో తెలంగాణ' కార్యక్రమంలో భాగంగాగురువారం హై దరాబాద్ గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీలో ని ర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ శివప్రతాప్ శుక్లా,సం స్థ ప్రతినిధుల చేతుల మీదుగా నందిని ఈ పురస్కారా న్ని అందుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 2025 --26 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకుఈ ఉపకార వేతనాలు అందిస్తున్నట్లు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరె న్స్ మేనేజింగ్ డైరెక్టర్ కాస్పరస్ జాకోబస్ హెండ్రిక్ క్రోమ్ హౌట్ తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 632 మంది విద్యార్థు లను ఎంపిక చేయగా, తొలి విడతలో 134 మందికి ఉప కార వేతనాలు అందించినట్లు పేర్కొన్నారు.రాష్ట్ర టాప ర్‌కు రూ.5 లక్షలు, రెండో స్థానానికి రూ.3 లక్షలు, జిల్లా టాపర్లకు రూ.2 లక్షలు, నియోజకవర్గ టాపర్లకు రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్ర భుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతిలో టాపర్లుగా ని లిచిన విద్యార్థులకు మొత్తంగా రూ.2.2 కోట్ల ప్రోత్సా హకాలు అందించనున్నట్లువెల్లడించారు.ఎల్లారెడ్డినియో జకవర్గ టాపర్‌గా నిలిచి రూ.లక్ష పురస్కారం అందుకు న్న నందినిని గ్రామస్థులు, ఉపాధ్యాయులు అభినందిం చారు.

## న్యాయ కోసం కొవ్వొత్తుల వెలుగులతో ర్యాలీ

- హారణి నీ హత్య చేసిన నిధితులను కఠినంగా శిక్షించాలి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/జూలూరుపాడు/సెప్టెంబర్25/ అక్షరం న్యూస్: మండల పరిధిలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన ఇంద్రపల్లి హరిణి అనే యువతిని హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అదేవిధంగా హరిణి కుటుంబనికి ప్రభుత్వం న్యాయం చెయ్యాలని డిమాండ్ చేస్తు జూలూరుపాడు మండల కేంద్రాలలో గ్రామస్తులు,ప్రజా సంఘాలు,వివిధ పార్టీలు,మహిళ సంఘాల ఆధ్వర్యంలో శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీ అనంతరం అంబేద్కర్ సెంటర్లలో హరిణి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు.



## గుమ్మడివల్లిలో ఘనంగా గణేష్ లడ్డూ వేలం

- రూ.20 వేలలకు లడ్డూను కైవసం చేసుకున్న జూపల్లి యూత్



భద్రాద్రి కొత్తగూడెం /అశ్వారావుపేట /సెప్టెంబర్25/అక్షరం న్యూస్ : వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గుమ్మడివల్లి గ్రామంలో ప్రతిష్ఠించిన గణనాథుని లడ్డూ ప్రసాదం వేలం పాటను ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ వేలంలో గ్రామానికి చెందిన జూపల్లి యూత్ సభ్యులు పోటీపడి, 5 కిలోల బరువున్న లడ్డూ ప్రసాదాన్ని రూ.20,000లకు దక్కించుకున్నారు.గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ జూపల్లి యూత్ ముందుంటోందని గ్రామస్తులు తెలిపారు. స్థానిక సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతూ యువతను ఏకం చేస్తూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.గణనాథుని లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకోవడం పట్ల జూపల్లి యూత్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. గణేశుని ఆశీస్సులతో గ్రామాభివృద్ధికి, మరిన్ని సేవా కార్యక్రమాలకు తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు.లడ్డూ వేలంలో పాల్గొన్న యువతను, ఉత్సవ కమిటీ సభ్యులను గ్రామ పెద్దలు అభినందించారు.

## విజిపిపితయారీపై సర్పంచులకు కార్యదర్శులకు శిక్షణ



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 25/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని మీసాన్ పల్లి రైతు వేదిక లో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీపై ఎ ల్లారెడ్డి,నిజాంసాగర్,ముహమ్మద్ నగర్ మండలాలకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శుక్ర వారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సంద ర్భంగా గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీకి సంబంధించి అధికారులు పలు ముఖ్యమైన సూచనలు చేశారు.2026అక్టోబర్ 2 వ తేదీలోగా ప్రతి గ్రామ పంచా యతీలో గ్రామసభలు నిర్వహించి,విజిపిపి తయారీ ప్రక్రి యను పూర్తి చేయాలని సూచించారు.విజిపిపి లో పను ల ప్రణాళిక రూపొందించే ముందు ప్రతి గ్రామములో వి లేజ్ మ్యాప్ తో పాటు విలేజ్ సోషల్ మ్యాపులను తప్ప నిసరిగా సిద్ధం చేసుకోవాలని సూచించారు.గ్రామ ప్రజల అవసరాలను, అందుబాటులో ఉన్న వనరులు, ప్రస్తుత మౌలిక వసతులతో పాటు అభివృద్ధి అవసరాలను పరి గణలోకి తీసుకొని, ప్రజల భాగస్వామంతో విజిపిపి రూ పొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదన పు డిఆర్డిఓ, డిపిఓ, ఎల్లారెడ్డి, నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండలాలకు చెందిన ఎంపీడీవోలు, ఏపీవోలు వి విధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## భూసేకరణలో దళారుల చేతిలో మోసపోవద్దు

- **పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.**



పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / సెప్టెంబర్ 25 / అక్షరం న్యూస్ –:

జిల్లాలో భూసేకరణ ప్రక్రియకు సంబంధించి దళారులు, మధ్యవర్తుల మాటలు నమ్మి భూయ జమానులు మోసపోవద్దని కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. రామగుండం, ఎన్టీపీసీ, సింగరేణి, రాజాపూర్ ప్రాంతాలతో పాటు జాతీయ రహదారులు, రైల్వే మార్గాల విస్తరణ కోసం జరుగుతున్న భూసేకరణలో ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపారు. ఎక్కువ మొత్తంలో నష్టపరిహారం ఇప్పిస్తామంటూ కొందరు మధ్యవర్తులు భూయజమానులను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భూసేకరణకు సంబంధించిన పరిహారాన్ని ప్రభుత్వ నిబంధనల మేరకు నేరుగా అర్హులైన బాధితులకే చెల్లిస్తామని స్పష్టం చేశారు. నష్టపరిహారం ఇప్పిస్తామంటూ ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు.

## పొంగిపొర్లుతున్న ఇబ్రహీంపూర్ పెద్దచెరువు....

- **మత్తడి వద్దప్రత్యేక పూజలు చేసిన నాయకులు**



జనగామ జిల్లా/ రఘునాధపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబర్ 25 :

మండలంలోని ఇబ్రహీంపూర్ పెద్ద చెరువు మత్తడి పోస్తున్న సందర్భంగా చెరువు వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీశ్ చంద్ర రెడ్డి, గ్రామ సర్పంచ్ పోకల శ్రీనివాస్ చెరువు వద్దకు చేరుకుని గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రైతులకు పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో చెరువు పూర్తిస్థాయిలో నిండిపోయి మత్తడి పోస్తుండటంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నాయకులు, గ్రామ ప్రజలు మత్తడి నీటిని చూసి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోళ్ల రవి,మండల పార్టీ అధ్యక్షుడు గాదె మహేందర్ రెడ్డి, వైస్ సర్పంచ్ చింత నరేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు మేడిపల్లి నరేష్, మాటూరి పోశెట్టి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రక్త కణాలు దానం చేసిన న్యాయవాది నటేశ్వర్




మంచిర్యాల జిల్లా/ మందమర్రి, సెప్టెంబర్ 25/ అక్షరం న్యూస్ –:

మంచిర్యాల పట్టణంలోని సురేశ్ న్యూరో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న తాండూర్ మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన 80 ఏళ్ల మొండయ్యకి అత్యవసర పరిస్థితుల్లో రక్తకణాలు అవసరం కాగా మంచిర్యాలకు చెందిన న్యాయవాది నటేశ్వర్ రక్తకణాలు దానం చేశారు. నటేశ్వర్ ఇప్పటివరకు సుమారుగా 30 సార్లు రక్తకణాలు దానం చేయడంతో పాటు 50 సార్లు రక్తదానం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం, రక్తకణాలు అవసరమైన వారికి తన వంతు సహాయం అందిస్తూ ఆయన చేస్తున్న సేవలు పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా బ్లడ్ ఆర్గనైజర్ రహీమ్ మాట్లాడుతూ అత్యవసర సమయంలో రక్తకణాలు దానం చేసి మొండయ్యకి అండగా నిలిచిన నటేశ్వర్ ను ఆయన అభినందించారు. రక్తదానం ద్వారా ఒకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం లభిస్తుందనీ యువతతో పాటు ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి రక్తదానానికి ముందుకు రావాలి" అని అన్నారు. రక్తదానం -- ప్రాణదానం రక్తకణాల దానం మరో జీవితానికి భరోసా" అనే సందేశంతో ప్రతి ఒక్కరూ మానవతా సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం కరువు!




- **మూడు రోజుల క్రితం జరిగిన ఘటన**
- **ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సిబ్బంది నిర్లక్ష్యం**
- **ఎవరికీ చెప్పుకోలేక మౌనంగా ఉండిపోయిన బాధితుడు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట, సెప్టెంబర్ 25 (అక్షరం న్యూస్):స్థానిక అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు వైద్య సేవలు సకాలంలో అందడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రికి వస్తున్న రోగులకు కనీస వైద్యం, అవసరమైన మందులు అందుబాటులో ఉండటం లేదని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజుల క్రితం బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ యువకుడికి ఎదురైన అనుభవం ఆసుపత్రిలో వైద్య సేవల పరిస్థితిపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

### కనీస మందులు లేవు.. ఇంజెక్షన్లు అసలే లేవు!

వివరాల్లోకి వెళ్తే.. అశ్వారావుపేటలోని నందమూరి నగర్‌కు చెందిన అభినాష్ అనే యువకుడు మూడు రోజుల క్రితం బైక్‌పై నుంచి జారిపడి గాయాలపాలయ్యాడు. శరీర భాగాలపై గాయాలై రక్తస్రావం కావడంతో కుటుంబ సభ్యులు అతడిని ప్రాథమిక చికిత్స కోసం వెంటనే అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రికి వెళ్లిన అభినాష్‌కు అక్కడ ఇబ్బందికర పరిస్థితి ఎదురైందని బాధితుడు తెలిపాడు. అత్యవసరంగా ఇవ్వాల్సిన ఇంజెక్షన్లు, కనీసం నొప్పి నివారణ మాత్రలు కూడా అందుబాటులో లేవని సిబ్బంది చెప్పినట్లు పేర్కొన్నాడు.

### తూతూమంత్రంగా వైద్యం చేశారని ఆరోపణ!

ప్రభుత్వ ఆసుపత్రిలో తగిన స్థాయిలో వైద్యం అందించాల్సి ఉండగా, తన గాయాలను పూర్తిస్థాయిలో శుభ్రపరచడం, డ్రెస్సింగ్ చేయడం వంటి చికిత్స అందలేదని అభినాష్ ఆరోపించాడు. కేవలం ప్రాథమికంగా చికిత్స చేసి అక్కడి నుంచి



పంపించారని తెలిపాడు. అసలే



ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తనకు ఆసుపత్రిలో ఎదురైన పరిస్థితిపై ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక మూడు రోజులుగా మౌనంగా ఉన్నానని బాధితుడు పేర్కొన్నాడు. దీంతో ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది.

### ఉన్నతాధికారులు స్పందించాలి

నిత్యం పెద్ద సంఖ్యలో పేద, సామాన్య ప్రజలు వైద్యం కోసం వచ్చే అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన మందులు, ఇంజెక్షన్లు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. బాధితుడు చేసిన ఆరోపణలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని, బాధ్యతలో లోపం ఉన్నట్లు తేలితే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఆసుపత్రిలో అత్యవసర మందులు, ఇంజెక్షన్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కూతురు పుట్టినరోజు సందర్భంగా విద్యార్థినులకు 50 ప్లేట్ల పంపిణీ





మద్నూర్ / సెప్టెంబర్ 25 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలోని ఆదర్శ మోడల్ పాఠశాలలో విద్యార్థిని పుట్టినరోజు సందర్భంగా ఆమె తల్లిదండ్రులు సేవా కార్యక్రమం నిర్వహించారు. బిచ్కుంద మండలం పుల్కల్ గ్రామానికి చెందిన కొట్టెం అభిజ్ఞ మెనూర్ ఆదర్శ మోడల్ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్ చదువుతోంది. తన పుట్టినరోజును పురస్కరించుకుని ఆమె తల్లిదండ్రులు కొట్టెం సంగీత--సాయిలు విద్యార్థినులకు ఉపయోగపడేలా 50 నూతన ప్లేట్లను అందజేశారు. పాఠశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న 50 మంది విద్యార్థినులకు ఈ ప్లేట్లను పంపిణీ చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ నర్స గౌడ్, మెనూర్ గ్రామ సర్పంచ్ అశోక్ పటేల్ అభిజ్ఞ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది మాట్లాడుతూ, పుట్టినరోజు వేడుకలను కేవలం కుటుంబ సభ్యుల మధ్య జరుపుకోవడమే కాకుండా, ఇతరులకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థినులకు నిత్యావసరంగా ఉపయోగపడే ప్లేట్లను అందించడం ద్వారా అభిజ్ఞ తల్లిదండ్రులు సేవాభావాన్ని చాటుకున్నారని ప్రశంసించారు. విద్యార్థినుల అవసరాలను గుర్తించి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సామాజిక బాధ్యత, సేవాభావం పెంపొందుతాయని పలువురు పేర్కొన్నారు. అభిజ్ఞ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థినులకు ప్లేట్లు అందించిన కుటుంబ సభ్యులకు పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశోక్ పటేల్, ప్రిన్సిపాల్ నర్స గౌడ్, ఉపాధ్యాయులు మారుతి, జైనొద్దీన్, యు. అనిల్, హాస్టల్ కేర్ టెకర్ కవిత, ఏ. యన్. యం. శారద, ఉపాధ్యాయ బృందం సభ్యులు, విద్యార్థినియులు, తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలకు కాంగ్రెస్ నేతల కౌంటర్

- **దేవుడిని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడం సరికాదు.**
- **కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నేరెళ్ల మహేందర్ గౌడ్**

కరీంనగర్/హుజురాబాద్/ సెప్టెంబర్ 25/అక్షరం న్యూస్: హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధికార ప్రతినిధి నేరెళ్ల మహేందర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల వినాయక నిమజ్జన కార్యక్రమంపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు తప్పుబట్టారు. ఈ సందర్భంగా నేరెళ్ల మహేందర్ మాట్లాడుతూ.. వినాయక నిమజ్జనం జరిగిన తీరుపై కౌశిక్ రెడ్డి మాట్లాడే ముందు గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిమజ్జన కార్యక్రమాలు ఎలా జరిగాయో గుర్తు చేసుకోవాలని అన్నారు. ప్రజల మనోభావాలను అర్థం చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం, నీటి కొరత ఉన్న పరిస్థితుల్లోనూ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిందని పేర్కొన్నారు. హుజురాబాద్ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా రాజకీయ విమర్శలు చేయడం సరికాదని అన్నారు. చందాల భయంతో నియోజకవర్గానికి రాకుండా తప్పించుకున్న వ్యక్తి ఇప్పుడు నిమజ్జనం అంశంపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. హుజురాబాద్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు ఆధ్వర్యంలో గతంలో కంటే ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించామని, ఈ విషయం పట్టణ ప్రజలందరికీ తెలుసని అన్నారు. భక్తిని, దేవుడిని అడ్డుపెట్టుకుని ఓట్ల రాజకీయాలు చేయడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ చేపట్టిన పనులను తానే చేసినట్లు చెప్పుకోవడం తగదని విమర్శించారు. చిల్లర మాటలతో రాజకీయాలు చేయడం మానుకోవాలని, ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఎథిక్స్ కమిటీ అంశం నేపథ్యంలోనే కౌశిక్ రెడ్డి ఇలాంటి రాజకీయ విమర్శలు చేస్తున్నారని, హుజూరాబాద్ లో మళ్లీ ఉప ఎన్నిక రాబోతుందని ఆ ఎన్నికల్లో కౌశిక్ రెడ్డికి నియోజకవర్గ ప్రజలు తగిన




బుద్ధి చెప్తారని అన్నారు. నియోజకవర్గంలో ఎన్ని వినాయక మండపాలను సందర్శించారో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. దేవుడిని అడ్డుపెట్టుకుని రాజకీయ విమర్శలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్, పట్టణ అధ్యక్షుడు తిరుపతి, జిల్లా చేనేత సెల్ అధ్యక్షుడు సదానందం, మహిళా అధ్యక్షురాలు పుల్ల రాధ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాజీపేట శ్రీనివాస్, మొలుగు రాధ, మైనారిటీ నాయకుడు ఇమ్రాన్, సేవాదళ్ అధ్యక్షుడు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం.బి.బి.ఎస్ సీటు సాధించిన గాజుల పద్మావతికి ఘన సన్మానం



మంచిర్యాల జిల్లా/ మందమర్రి, సెప్టెంబర్ 25/ అక్షరం న్యూస్ –:

మందమర్రి పట్టణ మరియు గ్రామీణ అనుభవ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఆర్.ఎం.పి గాజుల శంకర్ కుమార్తె గాజుల పద్మావతి నీట్ లో ఉత్తమ ర్యాంకు సాధించి ఎంబీబీఎస్ సీటు పొందిన సందర్భంగా శుక్రవారం ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం తరఫున అభినందన పత్రాన్ని అందజేసి, ఆమెను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. గ్రామీణ వైద్యులు, ఆర్.ఎం.పి లు, పి.ఎం.పి ల కుటుంబాల నుంచి కూడా ఎంతోమంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో వైద్య వృత్తిలోకి రావాలని ఆకాంక్షించారు. కష్టపడి చదివి ఎంబీబీఎస్ సీటు సాధించిన గాజుల పద్మావతి విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, ఆమె భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయాలని సంఘం నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గోనే గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి అడ్డూరి సాంబమూర్తి, గౌరవ అధ్యక్షులు కట్ల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మంద తిరుమల రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గాదాసు శంకరయ్య, గోనే శ్రీనివాస్, గోనే సత్యం, వేముల నరసయ్య, అయిల్ల లక్ష్మణ్, తిప్పని శ్రీనివాస్, నర్సింగోజు తిరుపతి, రాయమల్లు, మల్లేష్ తదితర వైద్య మిత్రులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్: పద్మ శ్రీకాంత్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 25/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న గణేష్ ని మజ్జన కార్యక్రమాన్ని శుక్రవారం మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ అధికారులతో కలిసిపరిశీలించారు.నిమజ్జన ప్రాంతంలో కల్పించిన భద్రత ఏర్పాట్లు,పారిశుధ్య నిర్వ హణ,విద్యుత్ ఇతర మౌలిక వసతులను పరిశీలించారు.నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా,ఎలాంటి అవాంఛ నీయ ఘటనలకు తావులేకుండా సజావుగా జరిగేలా అ ధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.పట్టణ ప్ర జలతోపాటు గణేష్ ఉత్సవ నిర్వాహకులు అధికారుల కు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా ని ర్వహించేందుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్,తహసిల్దార్ ప్రేమ్ కుమార్, ఫైర్ ఆఫీసర్ వినోద్ కుమార్, సిఐ రాజారెడ్డి, ఎ స్సై ఎన్ రాజు మునిసిపల్ కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యు లు తదితరులు పాల్గొన్నారు.

## చిప్స్ తినుకుంటూ కూల్ డ్రింక్స్ తాగితే యమ డేంజర్.. ఎందుకో తెలుసా..?



వేసవిలో చాలామంది చల్లని పానీయాలు తాగడానికి ఇష్టపడతారు. ఇవి చాలా రుచిగా ఉండటంతోపాటు వెంటనే చల్లదనం కూడా ఇస్తాయి. అయితే కొందరు ఈ పానీయాలతోపాటు చిప్స్ కూడా తింటారు. కొందరిలో సాధారణంగా కనిపించే ఈ అలవాటు ఆరోగ్యానికి హానికరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి అలవాటు ఉంటే తక్షణమే మానుకోవాలని సూచిస్తున్నారు. కూల్‌డ్రింక్స్‌తో చిప్స్ తింటే ఏమవుతుందో ఇప్పుడు తెలుసుకుందాం..చల్లని పానీయాలలో చక్కెర ఎక్కువగా ఉంటుంది. కొన్నింటిలో కెఫీన్ కూడా ఉంటుంది. ఇవి తాగినప్పుడు తాత్కాలికంగా దాహం తగ్గినట్లు అనిపించినా, వాస్తవానికి శరీరంలో నీరు తగ్గే అవకాశం ఉంది. అంటే డీ హైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంది. దీనివల్ల నీరసం, తల తిరగడం, అలసట వంటి సమస్యలు రావచ్చు. వేసవిలో శరీరానికి తగినంత నీరు అవసరం కాబట్టి నీటిని శాతాన్ని తగ్గించ కూల్‌డ్రింక్స్ తాగడం మరింత ప్రమాదకరం.ఇక చిప్స్ విషయానికి వస్తే.. చిప్స్‌లో ఉప్పు, హానికరమైన కొవ్వులు (ట్రాన్స్ ఫ్యాట్స్) ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరంలో నీటిని తగ్గించడమే కాకుండా, ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కూడా దెబ్బతీస్తాయి. దాంతో దాహం మరింత పెరుగుతుంది. ఫలితంగా మళ్లీ మళ్లీ చల్లని పానీయాలు తాగే అలవాటు పెరుగుతుంది. దీర్ఘకాలంలో బరువు పెరగడం, జీర్ణ సమస్యలు, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది.అందుకే కూల్‌డ్రింక్స్ తరచూ తాగే అలవాటు ఉన్నవాళ్లు వాటికి బదులుగా నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీరు వంటి సహజ పానీయాలు తాగడం మంచిది. ఇవి శరీరానికి తేమను అందించి, ఆరోగ్యాన్ని కాపాడుతాయి. అదేవిధంగా కూల్‌డ్రింక్స్‌తోపాటు చిప్స్‌కు బదులుగా వేయించిన మఖానా, వేరుశెనగలు లేదా తాజా పండ్లు తినడం ఆరోగ్యానికి మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు





- చిన్నపాటి లోపానికీ తావులేకుండా ఏర్పాట్లు.. అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి.
- ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలి.. కార్యక్రమం ఆదర్శంగా నిలవాలి.
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్/సెప్టెంబర్ 25/అక్షరం న్యూస్ : ఈ నెల 30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల జరగనున్న కరీంనగర్ జిల్లా నూతన కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. కార్యక్రమ నిర్వహణలో ఎక్కడా చిన్నపాటి లోపానికీ తావులేకుండా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్పష్టం చేశారు.

### భవనాన్ని పరిశీలించిన కలెక్టర్

శుక్రవారం రాత్రి నూతన కలెక్టరేట్ భవనాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. శ్రీనివాస్‌రెడ్డితో పాటు పలువురు అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. కలెక్టర్ చాంబర్, సమావేశ మందిరం, అదనపు కలెక్టర్ల చాంబర్లు, మంత్రుల సమీక్ష సమావేశాల కోసం ఏర్పాటు చేసిన హాళ్లు, ఇతర గదులను పరిశీలించి అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు.

### పండుగ వాతావరణంలో ప్రారంభోత్సవం

నూతన కలెక్టరేట్ భవనాన్ని అత్యంత సుందరంగా అలంకరించాలని, ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలిచేలా ప్రతి అంశాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని పేర్కొన్నారు.

### ప్రోటోకాల్‌కు ప్రాధాన్యం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పోలీసు అధికారులు, ఇతర ఉన్నతాధికారుల పర్యటన నేపథ్యంలో ప్రోటోకాల్‌ను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. వారికి స్వాగతం పలకడంతో పాటు కార్యక్రమం పూర్తయ్యే వరకు సమన్వయం చేసేందుకు లైజనింగ్ అధికారులను ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని తెలిపారు.

### తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు

కలెక్టరేట్ ప్రారంభోత్సవంతో పాటు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సంబంధించి కూడా పటిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. వేదిక, ప్రెస్ గ్యాలరీ, అతిథులు, ప్రజలు, మీడియాకు అవసరమైన ఇతర సదుపాయాల విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశ మందిరంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు కూర్చునే విధంగా సీటింగ్ ఏర్పాట్లు పక్కాగా చేయాలని సూచించారు. కార్యక్రమం నిర్వహణలో చివరి నిమిషంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి అంశాన్ని ముందుగానే పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవం ఘనంగా, సమర్థవంతంగా జరిగేలా అధికారులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. శ్రీనివాస్‌రెడ్డి, డీఆర్వో స్వామి, ఆర్డీవో షర్మిల, ఏవో సుధాకర్, ఆర్అండ్‌బీ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భక్తిభావం, ఐక్యతకు ప్రతీక గణనాథుడి శోభాయాత్ర





- శాంతియుత వాతావరణం లో నిమజ్జనోత్సావాలను జరుపుకుందాం.
- సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణ అందరి బాధ్యత.
- భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనం ఉత్సవాలు.
- ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలి.
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / సెప్టెంబర్ 25 / అక్షరం న్యూస్ –: : భక్తిభావం, సమాజంలో ఐక్యతను పెంపొందించడానికి వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా జరిగే గణనాథుడి శోభాయాత్ర గొప్ప ప్రతీక అని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. గణనాథుడి నిమజ్జన శోభాయాత్రను పురస్కరించుకుని పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత స్వామివారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తుల జయజయధ్వానాల నడుమ గణనాథుల శోభాయాత్రను ఎమ్మెల్యే కూనంనేని లాంఛనంగా ప్రారంభించారు. ఆ తర్వాత త్రీటౌన్ సెంటర్లో ఏర్పాటు చేసిన స్వాగత వేదిక వద్దకు చేరుకుని, వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం గోదావరి తీరానికి తరలివెళ్తున్న విగ్రహాలకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా ప్రజలంతా ఒక్కచోట చేరి ఐక్యంగా జరుపుకునే ఇలాంటి ఉత్సవాలు సామరస్యానికి నిదర్శనమన్నారు. మన సాంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుకుంటూ రాబోయే తరాలకు అందించాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎంతో భక్తిశ్రద్ధలతో కొలిచిన విఘ్నేశ్వరుడి కృపాకటాక్షాలతో నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు, ప్రజలు సంయమనం పాటిస్తూ శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ లలిత కుమారి, కాంగ్రెస్ నాయకులు కంచర్ల చంద్రశేఖర్, నాగ సీతారాములు, లక్ష్మీప్రసన్న, కోనేరు చిన్ని, లక్ష్మణరావు, యెర్ర కామేష్, దేవాదాయ శాఖ కార్యదర్శి రజని తదితరులు పాల్గొన్నారు.





## హైరోక్స్ వ్యాయామం అంటే ఏమిటి.. ఎలా చేయాలి.. దీంతో కలిగే లాభాలేమిటి..?

ఫిట్‌నెస్‌పై ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం హైరోక్స్ (న్=ాశ) వంటి అధిక తీవ్రత కలిగిన వ్యాయామ విధానాలు ప్రాచుర్యం పొందుతున్నాయి. ఇది సాధారణ జిమ్ వ్యాయామాలు లేదా కేవలం రన్నింగ్‌కు భిన్నంగా ఉంటుంది. ఇందులో పరుగు, కండరాల బలం, శారీరక సామర్థ్యాన్ని పరీక్షించే వ్యాయామాలను కలిపి చేస్తారు. సాధారణంగా ఎనిమిది కిలోమీటర్ల పరుగు మధ్యలో ఎనిమిది రకాల వ్యాయామాలను చేయాల్సి ఉంటుంది. స్కీఎర్గ్, స్లెడ్ పుష్, స్లెడ్ పుల్, బర్పీ బ్రాడ్ జంప్స్, రోయింగ్, ఫార్మర్స్ క్యారీ, సాండ్‌బ్యాగ్ లంజెస్, వాల్ బాల్స్ ఇందులో ఉంటాయి. ప్రతి దశలో శరీరంపై భిన్నమైన ఒత్తిడి పడడంతో గుండె సామర్థ్యంతో పాటు కండరాల బలం, సహనశక్తి కూడా పరీక్షకు గురవుతాయి.

### శరీరానికి తీవ్రమైన సవాలు..

హైరోక్స్‌లో పరుగు, బలవర్ధక వ్యాయామాలు ఒకదాని తర్వాత మరొకటి చేయాల్సి రావడం వల్ల శరీరానికి తీవ్రమైన సవాలు ఎదురవుతుంది. పరుగు గుండె వేగాన్ని పెంచి శ్వాసకోశ సామర్థ్యాన్ని పరీక్షిస్తే, ఇతర వ్యాయామాలు కండరాల బలం, చురుకుదనం, సహనశక్తిని ఉపయోగించుకునేలా చేస్తాయి. ఈ రెండింటి కలయిక వల్ల పోటీ చివరి దశల్లో తీవ్ర అలసట ఏర్పడే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా అలసట పెరిగినప్పుడు వ్యాయామం చేసే విధానంలో పొరపాట్లు జరిగితే కండరాలు పట్టేయడం, కీళ్ల బెణుకులు, నడుము గాయాలు వంటి సమస్యలు తలెత్తుతాయి. అధికంగా శ్రమించడం వల్ల తీవ్రమైన అలసట, వేడి సంబంధిత అనారోగ్యాలు, ఎక్కువకాలం కొనసాగే శారీరక అలసట వంటి సమస్యలు కూడా ఎదురయ్యే అవకాశం ఉంటుంది.




### అందరికీ సరిపోతుందా..

అయితే హైరోక్స్ అందరికీ ఒకే విధంగా సరిపోదు. సాధారణంగా వ్యాయామానికి అలవాటు లేని వారు లేదా శారీరక సామర్థ్యం ఇంకా అభివృద్ధి చెందని వారు నేరుగా అధిక తీవ్రత కలిగిన ఈ విధానాన్ని ప్రారంభించడం సరికాదు. తీవ్రమైన గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు, నియంత్రణలో లేని కీళ్ల లేదా శరీర నిర్మాణ సంబంధిత గాయాలు ఉన్నవారు, ఇప్పటికే ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.

## వంద శాతం స్లీప్ స్కోర్ సాధించడం కష్టమా..? నిద్ర విషయంలో ఏం చేయాలి..?




ఆరోగ్యంగా, ఎక్కువకాలం జీవించేందుకు నిద్రకు ఎంతో ప్రాధాన్యం ఉంది. వ్యాపారవేత్త బ్రయాన్ జాన్సన్ తన ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా నిద్రకు ప్రత్యేకమైన ప్రాధాన్యం ఇస్తున్నారు. గత ఎనిమిది నెలలుగా తనకు పర్ఫెక్ట్ స్లీప్ స్కోర్ సాధ్యమైందని ఆయన వెల్లడించారు. అయితే ప్రముఖులు పాటించే నిద్ర విధానాలను అందరూ తప్పనిసరిగా అనుసరించాల్సిన అవసరం లేదని నిపుణులు సూచిస్తున్నారు. వ్యక్తిగత అవసరాలు మారుతాయి కాబట్టి, తగినంత సమయం నిద్రపోవడం, క్రమబద్ధమైన నిద్ర సమయాన్ని పాటించడం, నిద్ర నాణ్యతపై దృష్టి పెట్టడం ముఖ్యమని చెబుతున్నారు. మంచి నిద్ర మెదడు పనితీరు, శారీరక ఆరోగ్యం, మొత్తం శ్రేయస్సుకు తోడ్పడుతుంది.

### రోజూ ఒకే టైముకు నిద్రించాలి..

నిద్ర సమయాన్ని ప్రతిరోజూ సాధ్యమైనంత వరకు ఒకే విధంగా ఉంచడం వల్ల శరీరంలోని జీవ గడియారం క్రమబద్ధంగా పనిచేయడానికి సహాయపడుతుంది. అలాగే పడుకునే ముందు ఫోన్, ల్యాప్‌టాప్ వంటి ప్రకాశవంతమైన తెరలను ఎక్కువగా చూడకుండా ఉండడం మంచిది. పడుకునే గదిని చీకటిగా, నిశ్శబ్దంగా, సౌకర్యవంతంగా చల్లగా ఉంచడం కూడా నిద్రకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తుంది. రాత్రి వేళల్లో అధికంగా తినడం, ఆలస్యంగా కెఫీన్ వంటి ఉద్దీపన పదార్థాలను తీసుకోవడం నిద్రకు ఆటంకం కలిగిస్తాయి. అందువల్ల పడుకునే ముందు కొంత సమయం ప్రశాంతంగా గడపడం, శరీరం, మనసును విశ్రాంతికి సిద్ధం చేయడం ఉపయోగకరంగా ఉంటుంది.

### ఖరీదైన పరికరాలు కావాలా..

అయితే, మంచి నిద్ర కోసం ఖరీదైన పరికరాలు, ప్రత్యేకమైన పర్యవేక్షణ వ్యవస్థలు లేదా చాలా కఠినమైన నియమాలు అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. పెద్దలు సాధారణంగా రోజుకు 7 నుంచి 9 గంటల నాణ్యమైన నిద్రకు ప్రాధాన్యం ఇవ్వాలి. అవసరమైన నిద్ర సమయం వ్యక్తిని బట్టి మారుతుంది. నిద్ర విషయంలో సంక్లిష్టమైన విధానాల కంటే క్రమబద్ధత, తగినంత నిద్ర, నాణ్యమైన విశ్రాంతి ముఖ్యమైనవి. క్రమం తప్పకుండా పెద్దగా గురక పెట్టడం, రాత్రిపూట పదేపదే మేల్కొనడం, ఉదయం తలనొప్పి, పగటిపూట అధిక నిద్రమత్తు లేదా నిద్రలో శ్వాస ఆగినట్లు కనిపించడం వంటి లక్షణాలు ఉంటే వాటిని నిర్లక్ష్యం చేయకూడదు. ఇవి నిద్రలో శ్వాసకు సంబంధించిన సమస్యలకు సంకేతాలయ్యే అవకాశం ఉంది.

### సరిగ్గా నిద్రలేకపోతే గుండె ఆరోగ్యంపై ప్రభావం..

నిద్ర సరిగా లేకపోవడం గుండె ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపిస్తుంది. నిద్ర సమయంలో రక్తపోటు, గుండె వేగం, ఒత్తిడి హార్మోన్లు, జీవక్రియ వంటి అనేక శారీరక ప్రక్రియలు నియంత్రించబడతాయి. దీర్ఘకాలంగా నిద్ర సరిగా లేకపోవడం లేదా నిద్ర సమయాల్లో ఎక్కువ మార్పులు ఉండడం వల్ల శరీరంపై అదనపు ఒత్తిడి ఏర్పడే అవకాశం ఉంది. అయితే గుండె ఆరోగ్యానికి నిద్ర ఒక్కటే పరిష్కారం కాదు. క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయడం, సమతుల ఆహారం తీసుకోవడం, ఆరోగ్యకరమైన బరువును కొనసాగించడం, ఒత్తిడిని నియంత్రించడం, పొగాకుకు దూరంగా ఉండడం, మద్యపానాన్ని పరిమితం చేయడం కూడా ముఖ్యమే. కాబట్టి బ్రయాన్ జాన్సన్ విధానంలోని కొన్ని అలవాట్లను స్ఫూర్తిగా తీసుకోవచ్చు కానీ, ప్రధానంగా తగినంత నిద్ర, క్రమబద్ధమైన సమయం, మంచి నిద్ర నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వడం ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు.

## అండాశయ క్యాన్సర్ చికిత్సలో కొత్త పరీక్షా పరికరం.. క్యాన్సర్ వ్యాప్తిని ముందుగానే గుర్తించవచ్చు..



అండాశయ క్యాన్సర్ చికిత్సలో వ్యాధి శరీరంలో ఎంతవరకు వ్యాపించిందో ముందుగానే కచ్చితంగా తెలుసుకోవడం చాలా కీలకం. ముఖ్యంగా పొత్తికడుపులోని అవయవాలను కప్పి ఉండే పలుచని పొర అ ం ు ు న పెరిటోనియంలోకి క్యాన్సర్ వ్యాపించినప్పుడు చిన్నచిన్న కణితి ముద్దలను సాధారణ స్కాన్ల ద్వారా గుర్తించడం కొన్నిసార్లు కష్టంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో 68+ఘ-+ఘ-ఖీఉ్రా×-04ూజు/జు లేదా ఖీఉ్రా×ూజు అనే కొత్త తరహా స్కాన్ అండాశయ క్యాన్సర్ వ్యాప్తిని మరింత స్పష్టంగా గుర్తించేందుకు ఉపయోగపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. బెంగళూరులో 200 మంది అండాశయ క్యాన్సర్ బాధితులపై నిర్వహించిన అధ్యయనంలో సాధారణ కాంట్రాస్ట్ సీటీ స్కాన్‌తో పోలిస్తే ఖీఉ్రా× ూజు మెరుగైన ఫలితాలను చూపించింది.

### వ్యాధి తీవ్రతను 39 పాయింట్లతో అంచనా..

అండాశయ క్యాన్సర్ నిర్ధారణ సమయంలో 70 శాతానికి పైగా కేసుల్లో పెరిటోనియంలోకి క్యాన్సర్ వ్యాప్తి ఉన్నట్లు అధ్యయనం వెల్లడించింది. దీనివల్ల పొత్తికడుపు ఉబ్బరం, నొప్పి, మల విసర్జనలో మార్పులు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అయితే లక్షణాలను బట్టి మాత్రమే వ్యాధి ఎంతవరకు వ్యాపించిందో అంచనా వేయడం సాధ్యం కాదు. అందుకే వైద్యులు పెరిటోనియల్ క్యాన్సర్ ఇండెక్స్ ద్వారా పొత్తికడుపులోని 13 ప్రాంతాలను పరిశీలించి, వ్యాధి తీవ్రతను గరిష్ఠంగా 39 పాయింట్ల వరకు అంచనా వేస్తారు. ముఖ్యంగా పేగులు, మెసెంటరీ, పొత్తికడుపు పైభాగంలోని కొన్ని ప్రాంతాల్లో క్యాన్సర్ ఉంటే పూర్తిగా తొలగించడం కష్టమవుతుంది. స్కాన్‌లో వ్యాధి తీవ్రత తక్కువగా కనిపిస్తే, శస్త్రచికిత్స సమయంలో పూర్తిగా తొలగించడం సాధ్యం కాదని తేలే పరిస్థితి ఏర్పడుతుంది.

# భారీ వర్షాలకు నేలవాలిన పత్తి, వరి పంటలు



- ఎల్‌నినో ప్రభావంతో ఆలస్యమైన వర్షాలు.. తీవ్ర ఇబ్బందుల్లో రైతాంగం
- పంట నష్టాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులను ఆదుకోవాలి.
- తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చేల్పూరి రాము

కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 25/అక్షరం న్యూస్: భారీ వర్షాలకు నేల వాలిన పత్తి వరి పంటలు ఎల్ ని నో ప్రభావంతో ఆశమైన ఆలస్యమైన వర్షాలు తీవ్ర ఇబ్బందులు రతంగం పంట నష్టం క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాము ప్రభుత్వాలు డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము మాట్లాడుతూ,ఎల్‌నినో ప్రభావంతో సరైన సమయంలో వర్షాలు కురవక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న కరీంనగర్ జిల్లా రైతాంగం, ఎట్టకేలకు వర్షాలు కురవడంతో పంటలు సాగు చేసింది. అయితే గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, ఈదురుగాలులు రైతులను మరోసారి తీవ్ర ఆందోళనకు గురిచేశాయి. జిల్లాలోని పలు ప్రాంతాల్లో పత్తి చేనులు, వరి పొలాలు నేలవాలడంతో రైతులు నష్టాలను చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటూ రైతులు అప్పులు చేసి పంటలు సాగు చేశారు. పత్తి, వరి పంటల కోసం విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీలకు పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టారు. పంటలు చేతికందే దశకు చేరుకున్న సమయంలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురవడంతో పలు ప్రాంతాల్లో పంటలు నేలమట్టమయ్యాయి. దీంతో రైతులు పెట్టిన పెట్టుబడులు దెబ్బతినడంతో పాటు దిగుబడులు తగ్గే ప్రమాదం ఏర్పడింది. ఇప్పటికే వాతావరణ పరిస్థితుల కారణంగా సాగులో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులకు తాజా వర్షాలు మరింత నష్టాన్ని కలిగించాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలు నేలవాలడంతో నష్టం ఎంతమేర జరిగిందనే దానిపై ప్రభుత్వం తక్షణమే సమగ్రంగా అంచనా వేయాల్సిన అవసరం ఉందని రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

క్షేత్రస్థాయిలో పంట నష్టాలను పరిశీలించాలి.

భారీ వర్షాలు, ఈదురుగాలులతో దెబ్బతిన్న పత్తి, వరి వ ం ట ల ను ం ా ప్ర



ప్ర భు త్వం వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము డిమాండ్ చేశారు. రైతుల పంట నష్టాలను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి సమగ్ర నివేదిక రూపొందించాలని, నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తగిన పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. ప్రకృతి వైపరీత్యాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. పంట నష్టాలపై తక్షణమే సర్వే నిర్వహించి, అర్హులైన రైతులకు ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని చెల్పూరి రాము ప్రభుత్వాన్ని కోరారు.

### ఎలాంటి కారణాలు లేకుండానే బరువు

# తగ్గుతున్నారా.. అది క్యాన్సర్‌కు సూచన అవుతుందా..?

ఎలాంటి కారణం లేకుండా బరువు తగ్గడం కొన్నిసార్లు శరీరంలో దాగి ఉన్న ఆరోగ్య సమస్యలకు సంకేతం అయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా బరువు తగ్గడంతోపాటు సాధారణ రక్త పరీక్షల్లో వరుసగా మార్పులు కనిపిస్తే, వాటిని నిర్లక్ష్యం చేయకూడదని తాజా అధ్యయనం సూచిస్తోంది. వయస్సు, లింగాన్ని పరిగణనలోకి తీసుకుని రక్త పరీక్షలలో కాలక్రమేణా వచ్చే మార్పులను పరిశీలించడం ద్వారా క్యాన్సర్ ముప్పును గుర్తించే అవకాశం ఉంటుందని పరిశోధకులు తెలిపారు. సాధారణ పరీక్షల్లో కనిపించే మార్పులను విడివిడిగా కాకుండా, గత పరీక్షలతో పోల్చి పరిశీలించడం ద్వారా క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించేందుకు ఉపయోగపడే సమాచారాన్ని పొందవచ్చని అధ్యయనం పేర్కొంది.

### రక్త పరీక్షల మార్పులు, క్యాన్సర్ ముప్పు..

యూకేలో నిర్వహించిన ఈ పరిశోధనలో 2.75 లక్షల మందికి పైగా రోగుల సమాచారాన్ని పరిశీలించారు. వీరిలో దాదాపు 14 వేల మందికి ఆరు నెలల్లో క్యాన్సర్ నిర్ధారణ అయింది. ఒక్కసారి చేసిన రక్త పరీక్షలో కనిపించే అసాధారణ ఫలితాలతోపాటు, వరుస పరీక్షల్లో చోటుచేసుకున్న మార్పులు క్యాన్సర్ నిర్ధారణతో ఎలా సంబంధం కలిగి ఉన్నాయో పరిశోధకులు విశ్లేషించారు. మొత్తం 26 రకాల రక్త పరీక్షల మార్పులు క్యాన్సర్ ముప్పుతో సంబంధం కలిగి ఉన్నట్లు గుర్తించారు. వయస్సు, లింగాన్ని పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఈ మార్పులు క్యాన్సర్‌ను గుర్తించడంలో ఒక్కసారి కనిపించే అసాధారణ ఫలితాల కంటే మరింత ఉపయోగకరంగా ఉన్నట్లు పరిశోధకులు తెలిపారు.

### ఎలాంటి క్యాన్సర్ అనేది తెలుస్తుందా..



కొన్ని రక్త పరీక్షలలో వచ్చే మార్పులు నిర్దిష్ట రకాల క్యాన్సర్లతో సంబంధం ఉన్నట్లు కూడా అధ్యయనంలో గుర్తించారు. తెల్ల రక్తకణాలు, న్యూట్రోఫిల్స్‌లో వచ్చే మార్పులు ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో సంబంధం కలిగి ఉండగా, ఎర్ర రక్తకణాల సంఖ్య, హీమటోక్రిట్, ప్లేట్‌లెట్-లింఫోసైట్ నిష్పత్తిలో మార్పులు ప్రోస్టేట్ క్యాన్సర్‌తో సంబంధం ఉన్నట్లు గుర్తించారు. అలాగే ఎంసీవీ అనే రక్త సూచికలో వచ్చే మార్పులు పేగు క్యాన్సర్, లింఫోమాతో సంబంధం ఉన్నట్లు పరిశోధకులు పేర్కొన్నారు. రక్త పరీక్షల్లో ఒక్కసారి కనిపించే స్వల్ప మార్పులకంటే, కాలక్రమంలో అవి ఎలా మారుతున్నాయో గమనించడం మరింత సమాచారాన్ని అందిస్తాయని అధ్యయనం సూచించింది.

### ఇతర కారణాలు కూడా ఉండే చాన్స్..

అయితే రక్త పరీక్షల్లో ఇలాంటి మార్పులు కనిపించినంత మాత్రాన క్యాన్సర్ ఉందని అర్థం కాదు. బరువు తగ్గడానికి అనేక ఇతర కారణాలు కూడా ఉండే వీలు ఉంటుంది. ఈ అధ్యయనం ప్రధానంగా కారణం తెలియకుండా బరువు తగ్గుతున్న వ్యక్తుల్లో సాధారణ రక్త పరీక్షల ఫలితాలను మరింత సమర్థవంతంగా ఉపయోగించి, తదుపరి క్యాన్సర్ పరీక్షలు అవసరమైన వారిని గుర్తించే అవకాశంపై దృష్టి పెట్టింది. అందువల్ల వివరించలేని బరువు తగ్గడం కొనసాగితే, రక్త పరీక్షల ఫలితాలను వైద్య నిపుణుల సలహాతో పరిశీలించుకోవడం, అవసరమైతే తదుపరి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యను ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుంది.

## ఉప్పు వర్సెస్ చక్కెర.. గుండె ఆరోగ్యానికి ఏది ఎక్కువ హాని చేస్తుంది..?



గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపే ఆహార పదార్థాల్లో ఉప్పు, చక్కెర రెండూ ముఖ్యమైనవే. పరిమిత మోతాదులో వీటిని ఆహారంలో భాగంగా చేసుకోవడం మంచిది. అయితే మితిమీరిన ఉప్పు, అదనపు చక్కెర తీసుకోవడం వల్ల గుండె జబ్బుల ముప్పు పెరుగుతుంది. ముఖ్యంగా అధిక రక్తపోటు ఉన్నవారికి ఉప్పు ఎక్కువగా తీసుకోవడం మరింత సమస్యగా మారుతుంది. అధిక ఉప్పు శరీరంలో నీటిని నిల్వ చేసేలా చేసి రక్తపోటును పెంచుతుంది. దీనివల్ల గుండె, రక్తనాళాలపై ఒత్తిడి పెరిగి గుండె జబ్బులు, గుండెపోటు, పక్షవాతం వంటి సమస్యల ముప్పు పెరుగుతుంది. మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు కూడా ఉప్పు విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి.

### వంటల్లో వేసే ఉప్పే కాదు..

రోజువారీ ఆహారంలో సోడియం ఎక్కువగా చేరడానికి వంటలో లేదా భోజన సమయంలో వేసే ఉప్పే కారణం కాదు. ప్యాకెట్ ఆహారాలు, తక్షణం తయారుచేసుకునే ఆహారాలు, సాస్‌లు, ఊరగాయలు, ఉప్పగా ఉండే చిరుతిళ్లు వంటి వాటిలోనూ సోడియం అధికంగా ఉంటుంది. అందువల్ల టేబుల్‌పై ఉప్పు డబ్బాను పక్కన పెట్టడం మాత్రమే సరిపోదు. ఆహార పదార్థాలపై ఉండే లేబుళ్లను పరిశీలించి సోడియం తక్కువగా ఉన్న వాటిని ఎంచుకోవడం, తాజా లేదా తక్కువగా ప్రాసెస్ చేసిన ఆహారాలకు ప్రాధాన్యం ఇవ్వడం ఉపయోగకరం. మరోవైపు అధికంగా అదనపు చక్కెర తీసుకోవడం బరువు పెరగడం, ఊబకాయం, టైప్-2 మధుమేహం, రక్తంలో ట్రైగ్లిజరైడ్లు పెరగడం వంటి సమస్యలకు దారితీస్తుంది. ఇవన్నీ కాలక్రమంలో గుండె జబ్బుల ముప్పును పెంచుతాయి.

### ఏది ప్రమాదకరం..

అయితే ఉప్పు, చక్కెరలో ఏది ఎక్కువ ప్రమాదకరమనే ప్రశ్నకు ఒకే సమాధానం ఉండదు. అధిక రక్తపోటు ఉన్నవారు అదనపు సోడియం తగ్గించడంపై ఎక్కువ దృష్టి పెట్టాల్సి ఉంటుంది. ఊబకాయం, మధుమేహం లేదా ట్రైగ్లిజరైడ్లు ఎక్కువగా ఉన్నవారు అదనపు చక్కెర, మొత్తం కేలరీలపై శ్రద్ధ పెట్టాలి. అంటే ఒకటి పూర్తిగా ప్రమాదకరం, మరొకటి సురక్షితం అని భావించకూడదు. రెండింటినీ మితంగా తీసుకోవడం అవసరం. వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులను బట్టి ఆహారంలో ఏది ఎంత తగ్గించాలనే విషయం మారుతుంది. ముఖ్యంగా అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, మూత్రపిండాల వ్యాధి లేదా ఇతర గుండె సంబంధిత ముప్పులు ఉన్నవారు వైద్యులు లేదా పోషకాహార నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.

### ఆహారం విధానాన్ని మార్చాలి..

గుండె ఆరోగ్యం కోసం ఉప్పు లేదా చక్కెర ఒక్కదానిపైనే దృష్టి పెట్టకుండా మొత్తం ఆహార విధానాన్ని మార్చుకోవడం ముఖ్యం. కూరగాయలు, పండ్లు, సంపూర్ణ ధాన్యాలు వంటి తాజా, తక్కువగా ప్రాసెస్ చేసిన ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలి. ప్యాకెట్ ఆహారాలు, అధికంగా ప్రాసెస్ చేసిన చిరుతిళ్లు, చక్కెర కలిగిన పానీయాలు, అదనపు చక్కెర లేదా సోడియం ఎక్కువగా ఉన్న పదార్థాలను పరిమితం చేయాలి. శారీరక శ్రమ, ఆరోగ్యకరమైన బరువు, ధూమపానానికి దూరంగా ఉండడం, రక్తపోటు, కొలెస్ట్రాల్, రక్తంలో చక్కెరను నియంత్రించుకోవడం కూడా గుండె ఆరోగ్యానికి కీలకం. కాబట్టి ఒక్క పదార్థాన్ని పూర్తిగా మానేయడం కంటే, ఉప్పు, అదనపు చక్కెర రెండింటినీ మితంగా తీసుకుంటూ మొత్తం ఆహార నాణ్యతను మెరుగుపరచడం మరింత ఉపయోగకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

# సిగ్మా సక్సెస్ కావడం ఖాయం



'ఎవరిమాటా వినని వాడ్ని 'సిగ్మా' అంటారని తెలిసింది. ఇది నిజంగా న్యూ థాట్. ట్రైలర్ చూస్తే సినిమా చూడాలనిపిస్తుంది. సక్సెస్ ఖాయం. ఈ వేడుకకు రావడానికి కారణం సందీప్‌కిషన్. తను నా కుటుంబసభ్యుల్లో ఒకడు. విజయ్ కుమారుడు జేసన్ సంజయ్ డైరెక్షన్‌లో సినిమా అనగానే.. వాళ్ల తాత ఎస్.ఏ.చంద్రశేఖర్ గుర్తొచ్చారు. ఆయన దర్శకత్వంలో చట్టానికి కళ్లులేవు, దేవాంతకుడు వంటి మంచి సినిమాలు చేశాను. ఆయన మనవడు సినిమా అనగానే రాకుండా ఉండలేకపోయా. వాళ్ల నాన్న విజయ్‌లా సంజయ్ కూడా గొప్ప స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నా.
ఈ సినిమా సందీప్‌కిషన్‌కి బ్లాక్‌బస్టర్‌గా నిలవాలి' అని అగ్ర కథానాయకుడు చిరంజీవి ఆకాంక్షించారు. సందీప్‌కిషన్ హీరోగా జేసన్ సంజయ్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ అడ్వెంచర్ 'సిగ్మా'. ఫరియా అబ్దుల్లా కథానాయిక. లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ నిర్మించిన ఈ చిత్రం అక్టోబర్ 2న విడుదల కానున్నది. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో చిరంజీవి మాట్లాడారు. జేసన్ సంజయ్ మాట్లాడుతూ 'ఇది యాక్షన్ అడ్వెంచర్. కొత్త ఎలిమెంట్స్ ఉంటాయి. ట్రెజర్ హంట్ మూవీ ఇది. సమ్‌థింగ్ స్పెషల్‌గా ఉంటుంది. నన్ను, నా విజన్‌ని నమ్మినందుకు సందీప్‌కి థ్యాంక్స్. ప్రేక్షకుల స్పందన కోసం ఎదురు చూస్తున్నా' అని పేర్కొన్నారు. 'మమ్మల్ని నమ్మి ఇంత ఖర్చుపెట్టిన లైకా సంస్థకు కృతజ్ఞతలు. డైరెక్టర్‌గా జేసన్ సంజయ్ డెబ్యూ మూవీకి నేను హీరో అనగానే నమ్మలేకపోయా. 70 రోజుల్లో అద్భుతంగా సినిమా తీశాడు తను. గోల్డ్ స్పూన్‌తో పుట్టినా.. స్వయంకృషితో ఎదగాలని తపించే 24ఏండ్ల కుర్రాడు తీసిన సినిమా ఇది' అని హీరో సందీప్‌కిషన్ చెప్పారు. ఇంకా ఫరియా అబ్దుల్లా, చోటా కె.నాయుడు, తమన్, మిర్చి సంపత్ తదితర చిత్రబృందంతోపాటు నవీన్ యర్నేని, లగడపాటి శ్రీధర్, ఎస్‌కేఎన్, సాయిరాజేశ్ తదితరులు కూడా మాట్లాడారు.

# ఆత్మగౌరవ ప్రతీక

ఆంధ్రప్రదేశ్‌కి చెందిన లెజెండరీ జానపద గాయని గరివిడి లక్ష్మి జీవిత కథ ఆధారంగా రూపొందిస్తున్న చిత్రం 'గరివిడి లక్ష్మి'. ఆనంది టైటిల్ రోల్‌ని పోషిస్తున్నది. గౌరి నాయుడు జమ్ము దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, కృతిప్రసాద్ నిర్మిస్తున్నారు.
బుర్ర కథలను ఓ ఉద్యమంగా మార్చి గ్రామీణ ఆత్మగౌరవానికి ప్రతీకలా



నిలిచిన గరివిడి లక్ష్మి జీవితానికి సెల్యూట్ లాంటి సినిమా ఇదని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రం నుంచి 'కొండ కోన' అనే పాటను విడుదల చేశారు. అక్టోబర్ 17న ఈ సినిమా విడుదలకానుంది. ఈ చిత్రానికి సంగీతం: చరణ్‌అర్జున్, నిర్మాతలు: టీజీ విశ్వప్రసాద్, కృతిప్రసాద్, దర్శకత్వం: గౌరీ నాయుడు జమ్ము.

# విమల్ కృష్ణ టేకింగ్, రాగ్ మయూర్ నటన ఎలా ఉంది..

'డిజె టిల్లు' వంటి సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ తర్వాత దర్శకుడు విమల్ కృష్ణ తెరకెక్కించిన తాజా చిత్రం 'అనుమాన పక్షి'. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా కథాకథనాలు ఎలా ఉన్నాయో సమీక్షలో చూద్దాం.




కథేంటంటే: సన్నీ (రాగ్ మయూర్) 'అనుమాన పక్షి' పేరుతో ఓ యూట్యూబ్ ఛానెల్ నడుపుతుంటాడు. ప్రతి విషయాన్ని అతిగా ఆలోచించడం, అందరినీ అనుమానించడం అతని నైజం. ఈ క్రమంలో తన స్నేహితుడు అనంతు డిప్రెషన్‌లో ఉన్నానని, కాశ్మీర్‌లో ఆత్మహత్య చేసుకుంటానని ఫోన్ చేస్తాడు. దాంతో సన్నీ, రమ్య అనే అమ్మాయిని ఇష్టపడే వర్మ (ప్రిన్స్) సహాయంతో కాశ్మీర్ బయలుదేరుతాడు. అక్కడ కన్య (మెరిన్ ఫిలిప్) పరిచయమవ్వడం, అనుకోకుండా వర్మ హత్యకు గురికావడం, రీల్స్ చేయడానికి పిచ్చిగా ప్రయత్నించే పోలీస్ ఆఫీసర్ వాసు (అజయ్) ఎంట్రీ ఇవ్వడం జరుగుతుంది. వీరందరి మధ్య సంబంధం ఏమిటి? ఈ చిక్కుముడిని సన్నీ ఎలా విప్పాడు? అనేదే ఈ చిత్ర అసలు కథ.
విశ్లేషణ: దర్శకుడు విమల్ కృష్ణ ఎంచుకున్న పాయింట్ చాలా కొత్తగా ఉంది. ప్రతి చిన్న విషయానికి అనుమానపడే హీరో పాత్ర చుట్టూ తిరిగే సన్నివేశాలు విభిన్నంగా నవ్విస్తాయి. ప్రథమార్ధంలో హీరో చేసే అల్లరి, సిచ్యుయేషనల్ కామెడీ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇక ద్వితీయార్ధంలో అజయ్ పోలీస్ ఆఫీసర్‌గా చేసిన హంగామా, రీల్స్ కాన్సెప్ట్ ప్రస్తుత ట్రెండ్‌కు తగ్గట్టుగా సరదాగా సాగుతాయి. స్క్రీన్‌ప్లేలో సస్పెన్స్ ఎలిమెంట్స్ సినిమాపై ఆసక్తిని కలిగిస్తాయి.
నటీనటుల ప్రతిభ: లీడ్ రోల్ చేసిన రాగ్ మయూర్ తన అనుమానాలతో కూడిన పాత్రలో చాలా సహజంగా నటించాడు. మంచి టైమింగ్‌తో నవ్వులు పూయించాడు. తెలుగు తెరకు పరిచయమైన మెరిన్ ఫిలిప్ తన క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో మెప్పించింది. ప్రిన్స్, అజయ్ తమ పాత్రల పరిధి మేరకు చక్కటి నటన కనబరిచారు.
సాంకేతిక నిపుణులు: సాంకేతికంగా సినిమా రిచ్‌గా ఉంది. కాశ్మీర్ అందాలను సినిమాటోగ్రఫీ చాలా అద్భుతంగా క్యాప్చర్ చేసింది. నేపథ్య సంగీతం సినిమా మూడ్‌కు సరిగ్గా సరిపోయింది. నిర్మాణ విలువలు బాగున్నాయి.
అంతిమ తీర్పు (దీశీశీఎ ాఆఅవ): కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు 'అనుమాన పక్షి' మంచి ఛాయిస్ అవుతుంది.

## 'కాకా' డబ్బింగ్ షురూ

అగ్ర నటుడు చిరంజీవి 'కాకా' చిత్రం జనవరి 13న సంక్రాంతి బరిలో ప్రేక్షకుల ముందుకురాబోతున్న విషయం తెలిసిందే. ఫ్యామిలీ, యాక్షన్ అంశాల కలబోతగా పవర్‌ఫుల్ కథాంశంతో దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్‌కు మంచి స్పందన లభించింది. ఈ చిత్రంలో చిరంజీవి కదిరి కాళిదాస్‌గా కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన డబ్బింగ్ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం ఓ వీడియోను షేర్ చేసింది. షూటింగ్‌తో పాటు పోస్ట్‌ప్రొడక్షన్‌ను సమాంతరంగా నిర్వహిస్తున్నామని, త్వరితగతిన అన్ని కార్యక్రమాల్ని పూర్తి చేసి ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో చిత్రాన్ని విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. అనశ్వర రాజన్, నివేదా పేతురాజ్, సునీల్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, నిర్మాత: వెంకట్ కె నారాయణ, రచన-దర్శకత్వం: బాబీ కొల్లి.



## మాతృభూమి రక్షకుడు



విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న పీరియాడిక్ చిత్రం 'రణబాలి' దసరా కానుకగా అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకురాబోతున్న విషయం తెలిసిందే. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా విడుదల వాయిదా పడుతుందనే వార్తలకు చెక్ పెడుతూ చిత్రబృందం శనివారం కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది.తన మాతృభూమిని, ప్రజల్ని కాపాడేందుకు ప్రతిజ్ఞబూనిన వీర యోధుడు రణబాలిగా విజయ్ దేవరకొండ పవర్‌ఫుల్ లుక్‌తో పోస్టర్ ఆకట్టుకుంటున్నది. 1854 నుంచి 1878 మధ్య బ్రిటీష్ పాలనాకాలంలో జరిగిన యథార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రానికి సంగీతం: అజయ్-అతుల్, కథ, దర్శకత్వం: రాహుల్ సంకృత్యాన్.

## ప్రపంచంతో పోరాడుతా!



వివాహం తర్వాత మానసికంగా దృఢంగా మారారు రష్మిక మందన్నా. ఆమె ఎక్కడ మాట్లాడినా ఆ మాటల్లో ఓ పరిపూర్ణత్వం గోచరిస్తున్నది. తాజాగా ఇంటి ఇల్లాలుగా తన బాధ్యతల గురించి అద్భుతంగా మాట్లాడారామె. 'నా కుటుంబం అభ్యున్నతే నాకు ముఖ్యం. ఇప్పుడు ఇల్లాలిని మాత్రమే. త్వరలో తల్లిని కూడా అవుతా. అప్పుడు నా పిల్లల భద్రత కోసం, వారి సంతోషం కోసం అవసరమైతే ప్రపంచంతో పోరాడతా. నా కుటుంబానికి అందాల్సిన ప్రశాంతత, భద్రత విషయంలో రాజీపడను. మానవ సంబంధాలు, భావోద్వేగ అనుబంధాలకే నా ప్రథమ ప్రాధాన్యత' అని రష్మిక పునరుద్ఘాటించారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి.

## రామ నారాయణం జానకీ వల్లభం



దేశమంతా ఎదురు చూస్తున్న చిత్రాల్లో నితీశ్ తివారీ తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా పౌరాణిక దృశ్యకావ్యం 'రామాయణం' ఒకటి. ఇందులో సీతారాములుగా సాయిపల్లవి, రణబీర్‌కపూర్ నటిస్తున్న విషయం తెలిసిందే. దాదాపుగా మూడువేల కోట్ల నిర్మాణ వ్యయంతో రెండు భాగాలుగా నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్న ఈ చిత్రం దీపావళి కానుకగా విడుదల కానున్నది. ఈ సందర్భంగా మేకర్స్ ఈ సినిమా సంగీత ప్రయాణాన్ని షురూ చేశారు. సినిమాలోని తొలి పాట 'జై జై రామ్..' తెలుగు వెర్షన్‌ని శుక్రవారం విడుదల చేశారు.'అచ్యుతం కేశవం.. కృష్ణ దామోదరం.. రామ నారాయణం జానకీ వల్లభం..' అంటూ సాగే ఈ భక్తిరసాత్మక గీతాన్ని రాకేందు మౌళి రాయగా, ఏఆర్ రెహ్మాన్ స్వరపరిచారు. దీపాలి సహాయ్, రాఘవ్ కౌశిక్ ఆలపించారు. సినిమా నుంచి విడుదలైన ఈ తొలిపాట కథలోని ఆత్మను ప్రతిబింబిస్తుందని చిత్ర నిర్మాత నమిత్ మల్హోత్రా చెప్పారు. ప్రార్థనలోని స్వచ్ఛత, ఆత్మీయతకు ప్రతిరూపం ఈపాట అని ఏఆర్ రెహమాన్ అభిప్రాయపడ్డారు. భక్తుడికి రాముడితో ఉన్న అనుబంధాన్ని వ్యక్తీకరించే పాట ఇదని గీత రచయిత రాకేందు మౌళి చెప్పారు.

# స్వర్ణ గురి.. కమల్‌జీత్-సురుచి జోడీకి పసిడి

- 10 మీటర్ల పిస్టల్ మిక్స్‌డ్ టీమ్‌లో గేమ్స్ రికార్డు బ్రేక్
- 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్‌లో భారత జట్టుకు రజతం
- 10 వేల మీటర్ల రన్‌లో సిల్వర్ గెలిచిన గుల్వీర్ సింగ్



ఆసియా క్రీడల్లో భారత్ మళ్లీ పతక జోరు పెంచింది. గురి తప్పుతున్న షూటర్లు తిరిగి గాడిలో పడ్డారు. షూటర్లు ఓ స్వర్ణం, రజతం గెలిచి అందించిన ఉత్సాహాన్ని అథ్లెట్లు ట్రాక్‌పై కొనసాగిస్తూ మూడు పతకాలతో మెప్పిస్తే.. టీటీలోనూ ఓ కాంస్యం భారత్‌ను వరించింది. కబడ్డీలో భారత పురుషుల, మహిళల జట్లు ఫైనల్లో అడుగు పెట్టగా.. స్క్వాష్‌లో మూడు మెడల్స్ ఖాయం అయ్యాయి. కానీ, స్వర్ణం తెస్తారని ఆశించిన డబుల్స్ స్టార్ షట్లర్లు సాత్విక్ -చిరాగ్ తొలి రౌండ్‌లోనే ఓడిపోవడం ఒక్కటే నిరాశ కలిగించే అంశం.

భారత పిస్టల్ షూటర్లు ఆసియా క్రీడల్లో ఎట్టకేలకు మెరిశారు. వరుస ఎదురుదెబ్బల తర్వాత భారత శిబిరంలో పసిడి జోష్ నింపారు. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో కమల్‌జీత్- సురుచి ఇందర్ సింగ్ గేమ్స్ రికార్డు బ్రేక్ చేస్తూ స్వర్ణ పతకాన్ని ముద్దాడారు. వ్యక్తిగత విభాగాల్లో ఎదురైన నిరాశను చెరిపేస్తూ మెగా క్రీడల్లో దేశానికి రెండో పసిడి పతకాన్ని అందించారు. మరోవైపు, పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ టీమ్ ఈవెంట్‌లో ఐశ్వరీ ప్రతాప్ సింగ్ తోమర్, రుద్రాంక్ష్ పాటిల్, నీరజ్ కుమార్‌తో కూడిన భారత త్రయం రజత పతకాన్ని కైవసం చేసుకుంది. శుక్రవారం జరిగిన మిక్స్‌డ్ ఫైనల్లో కమల్‌జీత్- సురుచి జోడీ 484.6 పాయింట్లతో గేమ్స్, ఆసియా రికార్డులు బ్రేక్ చేసి అగ్రస్థానం అందుకుంది.

రజతం సాధించిన దక్షిణ కొరియా జోడీ సుహ్యాన్ హాంగ్ -- గెయున్ చూ (478.0 పాయింట్లు) కంటే భారత జంట ఏకంగా 6.6 పాయింట్ల భారీ ఆధిక్యంలో నిలవడం విశేషం. సురుచి 245.7 పాయింట్లు సాధించగా, కమల్‌జీత్ 238.9 పాయింట్లు జత చేశాడు. ఇరాన్ జట్టు (415.8 పాయింట్లు) కాంస్య పతకాన్ని దక్కించుకుంది. అంతకుముందు క్వాలిఫికేషన్ రౌండ్‌లోనూ భారత జంట అత్యధికంగా 587 పాయింట్లు సాధించింది. ఇది ఆసియాడ్ క్వాలిఫికేషన్ రికార్డు కాగా, ఆసియా రికార్డును సమమైంది. అంతకుముందు పురుషుల 10 మీ. ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో కమల్‌జీత్ 9వ స్థానంతో.. మహిళల్లో సురుచి 26వ స్థానంతో ఫైనల్ చేరుకోలేకపోయారు.

ఇక, పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ టీమ్ విభాగంలో ప్రతాప్ సింగ్, రుద్రాంక్ష్ , నీరజ్ కూడిన భారత జట్టు మొత్తంగా 1762 పాయింట్లు సాధించి రెండో స్థానంలో నిలిచి రజతాన్ని దక్కించుకుంది. చైనా జట్టు 1766 పాయింట్లతో స్వర్ణ పతకాన్ని సాధించగా, దక్షిణ కొరియా (1751 పాయింట్లు) కాంస్య పతకాన్ని గెలుచుకుంది. అంతకుముందు వ్యక్తిగత విభాగం ఫైనల్లో ప్రతాప్ సింగ్ 327.6 పాయింట్లతో 5వ స్థానంతో సరిపెట్టుకోగా, నీరజ్ కుమార్ 8వ స్థానంలో నిలిచాడు.

**సచిన్ ముందుకు.. ప్రీతి ఇంటికి**

భారత బాక్సర్ సచిన్ శివాచ్ పతకానికి అడుగు దూరంలో నిలిచాడు. పురుషుల 60 కేజీల కేటగిరీ ప్రిక్వార్టర్స్ పోరులో సచిన్ 4-1తో జోర్డాన్‌కు చెందిన మహమ్మద్ అద్నాన్ అబు జజేహ్‌పై ఘన విజయం సాధించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. కానీ, మహిళల 54 కేజీల విభాగంలో గత ఆసియా క్రీడల కాంస్య విజేత ప్రీతి పవార్ 0-5తో ఉత్తర కొరియా బాక్సర్ పాంగ్ చోల్ మి చేతిలో చిత్తుగా ఓడిపోయింది. మరోవైపు మహిళల హాకీ జట్టు 3-1తో ఆతిథ్య జపాన్‌ను ఓడించి సెమీఫైనల్ బెర్తును దాదాపు ఖాయం చేసుకుంది. ఫెన్సింగ్ పురుషుల ఫాయిల్, మహిళల యిపీ జట్లు ప్రిక్వార్టర్స్‌లోనే ఓటమి చవిచూశాయి.

**మనుష్-దియా జోడీకి కాంస్యం**

టేబుల్ టెన్నిస్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో భారత జోడీ మనుష్ షా -- దియా చితలే కాంస్యం అందుకుంది. సెమీఫైనల్లో మనుష్ -- దియా జంట 0-4తో చైనా ద్వయం, రెండో ర్యాంకర్ వాంగ్ చుకిన్ -- సన్ యింగ్ చేతిలో ఓటమి పాలైంది. ఇక సింగిల్స్ విభాగంలో షా, యశస్విని ఘోర్పడే ప్రిక్వార్టర్స్ చేరగా..ఆకుల శ్రీజ సహా మిగతా ప్యాడ్లర్ల పోరాటం ముగిసింది. స్క్వాష్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో జోష్న చిన్నప్ప -- వేలవన్ సెంథిల్ కుమార్, మహిళల సింగిల్స్‌లో అనాహత్ సింగ్, పురుషుల సింగిల్స్‌లో అభయ్ సింగ్ సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లడంతో భారత్‌కు మూడు పతకాలు ఖాయం అయ్యాయి. వీర్ చోత్రానీ క్వార్టర్స్‌లో ఓడాడు. ఆసియా క్రీడల సింగిల్స్ విభాగంలో స్వర్ణ పతకం గెలిచే విజేతలకు 2028 ఒలింపిక్స్ బెర్తు కూడా లభిస్తుంది.

**పసిడి పోరుకు కబడ్డీ కూత**

ఆసియాడ్‌లో భారత కబడ్డీ జట్లు తమ తిరుగులేని ఆధిపత్యాన్ని చాటుకున్నాయి. డిఫెండింగ్ చాంపియన్లు అయిన పురుషులు, మహిళల జట్లు ఏకపక్ష విజయాలతో ఫైనల్లోకి అడుగుపెట్టి స్వర్ణ పతకాలకు అడుగు దూరంలో నిలిచాయి. మహిళల సెమీఫైనల్లో భారత్ 48-24తో నేపాల్‌పై ఘన విజయం సాధించింది.

# మహిళల తర్వాత పురుషుల వంతు..

### టీమిండియా టార్గెట్ గోల్డ్, క్వార్టర్‌ఫైనల్‌లో ఎవరితో ఢీ అంటే?




ఆసియా క్రీడల్లో భారత మహిళల క్రికెట్ జట్టు అదిరిపోయే ప్రదర్శనతో స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. శ్రీలంకతో జరిగిన ఫైనల్లో ఘన విజయం సాధించి భారత్‌కు తొలి స్వర్ణాన్ని అందించింది. ఇప్పుడు అందరి దృష్టి పురుషుల క్రికెట్ జట్టుపై పడింది. మహిళల జట్టు సాధించిన విజయంతో పురుషుల టీమ్‌పైనా అంచనాలు పెరిగాయి. గత ఆసియా క్రీడల్లో స్వర్ణం సాధించిన భారత పురుషుల జట్టు.. ఈసారి కూడా అదే విజయాన్ని కొనసాగించాలని లక్ష్యంగా పెట్టుకుంది. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో బరిలోకి దిగుతున్న భారత జట్టుకు మరోసారి స్వర్ణ పతకం సాధించే అవకాశం ఉంది. అయితే ఈసారి ప్రయాణం అంత సులభంగా ఉండబోదు. టీ20 ఫార్మాట్‌లో ఒక్క మ్యాచ్‌లోనూ చిన్న పొరపాటు భారీ ప్రభావాన్ని చూపే అవకాశం ఉండటంతో.. ప్రతి మ్యాచ్‌ను పూర్తి స్థాయి ఏకాగ్రతతో ఆడాల్సి ఉంటుంది. భారత పురుషుల జట్టుకు మొదటి దశలో మ్యాచ్‌లు లేవు. ఐసీసీ ర్యాంకింగ్స్ ఆధారంగా భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లు నేరుగా క్వార్టర్‌ఫైనల్‌కు అర్హత సాధించాయి. భారత్ తన తొలి మ్యాచ్‌ను సెప్టెంబర్ 28న ఆడనుంది. గ్రూప్-ఎలో రెండో స్థానంలో నిలిచే జట్టు భారత్‌కు క్వార్టర్‌ఫైనల్ ప్రత్యర్థిగా ఉంటుంది. గ్రూప్-ఎలో ఆఫ్ఘనిస్తాన్, జపాన్, నేపాల్ జట్లు ఉన్నాయి. సెప్టెంబర్ 24 నుంచి 26 వరకు ఈ జట్ల మధ్య జరిగే మ్యాచ్‌ల ఫలితాల ఆధారంగా భారత్‌తో తలపడే జట్టు ఖరారవుతుంది. అంటే క్వార్టర్‌ఫైనల్‌లో ఆఫ్ఘనిస్తాన్, జపాన్ లేదా నేపాల్‌లో ఒక జట్టు ప్రత్యర్థిగా వచ్చే అవకాశం ఉంది. ఆసియా క్రీడలకు ముందు భారత్ జపాన్‌తో ఒక టీ20 మ్యాచ్ ఆడింది. ఆ మ్యాచ్ ఆసియా క్రీడల పోటీలో భాగం కాకపోయినా.. భారత జట్టుకు కీలకమైన సన్నాహక మ్యాచ్‌గా జరిగింది. అయితే జపాన్‌తో మ్యాచ్‌కు ముందు వర్షం, వాతావరణ పరిస్థితుల కారణంగా భారత్ సాధారణంగా చేయాల్సిన సన్నాహకాలను పూర్తిస్థాయిలో నిర్వహించలేకపోయింది.

ఇలాంటి పరిస్థితులు ఆసియా క్రీడల్లోనూ ఎదురయ్యే అవకాశం ఉంది. జపాన్‌లోని వాతావరణ పరిస్థితులు, పిచ్ స్వభావం, మ్యాచ్ సమయాలు వంటి అంశాలకు ఆటగాళ్లు త్వరగా అలవాటు పడాల్సి ఉంటుంది. టీ20 ఫార్మాట్‌లో ఐదు లేదా పది ఓవర్లలోనే మ్యాచ్ దిశ మారిపోయే అవకాశం ఉండటంతో.. ప్రత్యర్థిని తక్కువగా అంచనా వేయకుండా ప్రతి మ్యాచ్‌లోనూ పూర్తి స్థాయి సిద్ధత అవసరం.శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని భారత జట్టులో అభిషేక్ శర్మ, సంజు శాంసన్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, శివమ్ దూబే వంటి ఆటగాళ్లతో పాటు అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి వంటి అనుభవజ్ఞులు ఉన్నారు. ఇలాంటి కలయికతో భారత్‌కు బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో అనేక ప్రత్యామ్నాయాలు ఉన్నాయి. అయితే కేవలం పేరున్న ఆటగాళ్లు ఉండటం సరిపోదు. పరిస్థితులకు అనుగుణంగా ఎవరు ఎలా ఆడతారనేదే కీలకం.

సెప్టెంబర్ 28న జరిగే క్వార్టర్‌ఫైనల్‌లో విజయం సాధిస్తే భారత్ అక్టోబర్ 1న సెమీఫైనల్ ఆడుతుంది. అక్కడ మరో కఠినమైన ప్రత్యర్థి ఎదురయ్యే అవకాశం ఉంటుంది. షెడ్యూల్ ప్రకారం భారత్ క్వార్టర్‌ఫైనల్ గెలిస్తే.. తదుపరి దశలో గ్రూప్-ఎ విజేతతో శ్రీలంక ఆడే క్వార్టర్‌ఫైనల్ విజేతను ఎదుర్కొనే అవకాశం ఉంది. అక్టోబర్ 3న స్వర్ణ పతక పోరు జరగనుంది. భారత్ ఫైనల్‌కు చేరితే అదే రోజు గోల్డ్ మెడల్ కోసం బరిలోకి దిగుతుంది. పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ వంటి జట్లు కూడా నేరుగా నాకౌట్ దశలోకి వచ్చిన నేపథ్యంలో.. సెమీఫైనల్ లేదా ఫైనల్లో బలమైన ప్రత్యర్థులు ఎదురయ్యే అవకాశం ఉంది.

## ఆ రోజు యశస్వీ తప్పేమీ లేదు.. మైదానంలో గొడవకు అసలు కారణమిదే..!

శ్రీలంక పర్యటనలో కొలంబో టెస్టులో భారత ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (ఘింష్ఘుంజఆ జీుఱంఖుశ్రీ), బౌలర్ అసితా ఫెర్నాండో (అంఱ్ష్ఘు ఖీవతీఅఱఅసశీ)ల మధ్య మాటల యుద్ధం చివరకు జరిమానాకు దారి తీసిన విషయం తెలిసిందే. ఆ రోజు తప్పు ఎవరిది? ఎవరు హద్దు మీరారు? అనేది తాజాగా బయటపడింది. యశస్వీ ఔటైనప్పుడు నాన్ స్ట్రయికర్‌గా ఉన్న ధ్రువ్ జురెల్ (ఙష్ట్రతీబజ జీబతీవశ్రీ) ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో అసలు ఏం జరిగిందో చెప్పాడు. అర్ధ శతకానికి చేరువైన యశస్వీనిన ఔట్ చేసిన ఫెర్నాండో నోరు పారేసుకోవడంతోనే ఇద్దరి మధ్య గొడవ మొదలైందని జురెల్ వెల్లడించాడు.

కొలంబో టెస్టు సందర్భంగా తొలి రోజు మైదానంలో భారత ఓపెనర్ యశస్వీ జైస్వాల్, శ్రీలంక పేసర్ అసితా ఫెర్నాండోలు గొడవ పడిన విషయం తెలిసిందే. కానీ, ఈ వివాదంలో తప్పంతా లంక బౌలర్‌దే అని ధ్రువ్ జురెల్ అంటున్నాడు. మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రాతో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన జురుల్ కొలంబో టెస్టు తొలి రోజు గొడవలో యశస్వీ హద్దు మీరలేదని చెప్పాడు. ఆరోజు యశస్వీతో నాన్ స్ట్రయికర్‌గా క్రీజులో ఉన్న జురెల్ ఇద్దరి మధ్య మాటల యుద్ధం ఎలా మొదలైందో వివరించాడు.

'యశస్వీ ఔటయ్యాక వెనక్కి తిరిగి చూడకుండా పెవిలియన్ వైపు వెళ్తున్నాడు. అతడేమీ అనలేదు. వీడియో చూస్తే.. యశస్వీ ఒక్కసారిగా వెనక్కి తిరిగాడు. శ్రీలంక పేసర్ అతడిని ఏదో తిడుతున్నాడు. దాంతో.. అతడు ఆగకుండా నన్నుదుర్భాషలాడుతున్నాడు అని యశస్వీ నాతో చెప్పాడు. అసితా వైపు వెళ్లి నువ్వు నా వికెట్ తీశాడు. అందుకు అందరిలా సంబురాలు చేసుకో. అంతేతప్ప అనవసరంగా నోరు జారకు అని అన్నాడు. అందుకు లంక పేసర్ ఇంకా రెచ్చిపోయాడు. దాంతో. ఇద్దరూ నువ్వెంత అంటే నువ్వెంత అన్నట్టుగా చాలా దగ్గరగా వచ్చారు. ఆ గొడవకు కారణం అసితానే. యశస్వీ తన జోన్‌లో తానుంటాడు. కానీ, ఎవరైనా కావాలని రెచ్చగొడితే మాత్రం ఊరుకోడు. ఎవరైనా మనల్ని అకారణంగా దుర్భాషలాడితే వారికి వారి స్టయిల్లోనే బదులిస్తాం కదా' అని జురెల్ పేర్కొన్నాడు.

'ఏం అంటున్నావు' అని గుర్రుగా



ఓపెనర్ కేఎల్ రాహుల్ విఫలమైనా.. భారత్‌కు శుభారంభమిచ్చిన యశస్వీ జైస్వాల్‌ను అసితా ఫెర్నాండో ఔట్ చేశాడు. 45 పరుగుల వద్ద ఉన్న అతడిని బౌల్డ్ చేసిన లంక పేసర్.. మాటల యుద్ధానికి తెరతీశాడు. దాంతో, యశస్వీకి కోపమొచ్చింది. పెవిలియన్ వెళ్లాల్సిన అతడు.. 'ఏం అంటున్నావు' అని గుర్రుగా ఫెర్నాండో వైపు నడిచాడు. ఫెర్నాండో సైతం తగ్గకపోవడంతో వీరిద్దరి మధ్య గొడవ పెద్దదయ్యేలా కనిపించింది.

అయితే.. పరిస్థితిని గమనించిన లంక కెప్టెన్ ధనుంజయ డిసిల్వా ఇద్దరిని నిలువరించి దూరం పంపించేశాడు. కానీ, మరునాడు కామెంటేటర్ హర్ష భోగ్లే.. 'గొడవలు ఆటలో భాగమే. ఏది ఏమైనా యశస్వీ హద్దు మీరాడు. మీరు ఏం అనుకుంటున్నారు?' అని పోలింగ్ పెట్టాడు. తన గురించి వస్తున్న తప్పుడు కథనాలపై స్పందించిన ఓపెనర్.. మైదానంలో అసలు ఏం జరిగిందో తెలుసుకోకుండా తనను నిందించడం సరికాదని అన్నాడు. ఎవరైనా అనవసరంగా తమ జోలికొస్తే భారత జట్టు చూస్తూ ఊరుకోదని, తగిన బుద్ధి చెబుతుందని యశస్వీ స్పష్టం చేశాడు.

## భారత్-ఏ ఘన విజయం



పుదుచ్చేరి: ఆస్ట్రేలియా-ఏతో తొలి అనధికార టెస్టులో భారత్-ఏ ఘన విజయం సాధించింది. శుక్రవారం ముగిసిన ఈ పోరులో 162 పరుగుల తేడాతో ఆసీస్‌ను చిత్తు చేసింది. భారత్ ఇచ్చిన 363 పరుగుల లక్ష్య ఛేదనలో కంగారూ టీమ్ 55.1 ఓవర్లలో 200 రన్స్‌కే కుప్పకూలింది. శామ్స్ ములానీ, తుషార్ దేశ్‌పాండే చెరో మూడు వికెట్లు పడగొట్టారు.

## గిల్‌కు గాయం!



తిరువనంతపురం: వెస్టిండీస్‌తో ఈ నెల27న మొదలయ్యే వన్డే సిరీస్‌కు ముందు భారత జట్టులో గాయాల కలకలం రేగింది. శుక్రవారం జరిగిన నెట్ ప్రాక్టీస్ సెషన్‌లో పేసర్ సిరాజ్ విసిరిన షార్ట్ పిచ్ బంతి కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మోచేతికి బలంగా తాకింది. నొప్పితో తీవ్రంగా ఇబ్బంది పడిన గిల్‌కు వైద్య సిబ్బంది దాదాపు 20 నిమిషాల పాటు చికిత్స అందించారు.తర్వాత గిల్ తిరిగి నెట్స్‌లోకి వచ్చి త్రోడౌన్స్ ఎదుర్కొన్నాడు. మరోవైపు, దిగ్గజ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ నెట్స్‌లో తీవ్రంగా శ్రమించారు. ఈ నెల 23న తిరువనంతపురం చేరుకున్న వెస్టిండీస్ జట్టు ఇప్పటివరకు ప్రాక్టీస్‌కు దిగలేదు. విండీస్ బోర్డు ఆటగాళ్ల కాంట్రాక్ట్ ఫీజుల్లో 25 శాతం కోత విధించడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది.

## సాత్విక్ -- చిరాగ్‌కు షాక్




బ్యాడ్మింటన్‌లో భారత్‌కు భారీ ఎదురుదెబ్బ. మరోసారి స్వర్ణ పతకం సాధిస్తుందని భావించిన డిఫెండింగ్ చాంపియన్ సాత్విక్ సాయిరాజ్ -- చిరాగ్ శెట్టి జంట తొలి రౌండ్‌లోనే నిష్క్రమించింది. పురుషుల డబుల్స్ తొలి పోరులో భారత ద్వయం 21-12, 19-21, 14-21తో థాయిలాండ్‌కు చెందిన పకపోన్- పిరాట్చయ్ సుక్ఫున్ చేతిలో అనూహ్యంగా ఓడింది. మహిళల డబుల్స్‌లో పుల్లెల గాయత్రి-ట్రీసా జాలీ 21-16, 16-21, 21-16తో హాంకాంగ్ జంటపై గెలిచి క్వార్టర్స్‌కు చేరింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో తనీషా క్రాస్టో -- ధ్రువ్ కపిల జోడీ కూడా క్వార్టర్స్‌లో అడుగుపెట్టింది.

## అథ్లెటిక్స్‌లో మరో మూడు




భారీ అంచనాలున్న అథ్లెటిక్స్‌లో భారత్‌కు మరో మూడు పతకాలు లభించాయి. లాంగ్ డిస్టెన్స్ రన్నర్ గుల్వీర్ సింగ్ పురుషుల 10 వేల మీటర్ల పరుగులో రజతంగెలుచుకున్నాడు. 28 నిమిషాల 29.38 సెకన్ల టైమింగ్‌తో రేసును రెండో స్థానంలో ముగించాడు. భారత ఆర్మీలో నాయబ్ సుబేదార్‌గా విధుల్లో ఉన్న 28 ఏండ్ల గుల్వీర్ గత ఆసియాడ్‌లో సాధించిన కాంస్య పతకాన్ని ఈసారి రజతంగా మెరుగుపరుచుకున్నాడు. మహిళల పోల్ వాల్ట్‌లో 29 ఏండ్ల బరానికా ఇలంగోవన్ చరిత్రాత్మక కాంస్య పతకాన్ని సాధించింది. ఈ పోటీలో ఆమె 4.15 మీటర్ల ఎత్తును అధిగమించి మూడో స్థానంలో నిలిచింది. పోల్ వాల్ట్ విభాగంలో భారత్‌కు లభించిన తొలి పతకం ఇదే కావడం విశేషం. మహిళల షాట్‌పుట్ పోటీల్లో భారత అథ్లెట్ మన్‌ప్రీత్ కౌర్ గుండును 17.17 మీటర్ల దూరం విసిరి కాంస్య పతకాన్ని దక్కించుకుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609